

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరించాల్సిందే

- అదానీలకు దండం పెట్టి అడుగుతున్నాం
- మాజీమంత్రి, ఎమ్మెల్యే సోమిరెడ్డి

11

# తప్పు జరిగితే ఒప్పుకోను!

- మద్యం.. ఇసుక విషయంలో స్పష్టంగా ఉన్నా
- క్షేత్రస్థాయిలో పాలసీ అమలు బాధ్యత మీదే...
- బెల్ట్ షాపులపై భారీ పనిష్మెంటివ్వండి...
- మొదటిసారి తప్పునకు రూ.5లక్షల ఫైన్
- తప్పు రిపీట్ చేస్తే పర్మిషన్ క్యాన్సిల్..
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి హెచ్చరిక



2

## ఏవియేషన్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు..

# ఏపీ ఎంతో అనుకూలం



- అలయెన్స్ టెక్సాస్ తరహా ప్రాజెక్టులకు అనువుగా ఏపీ తీరప్రాంతం
- రాస్ పెరోట్ జూనియర్‌తో రాష్ట్ర మంత్రి లోకేష్ భేటీ
- ఏపీ అభివృద్ధి ప్రాజెక్ట్‌ల్లో భాగం పంచుకోవాలని వినతి

3

## సీఎం చంద్రబాబుతో అదానీ బృందం చర్చలు

### పరాకాష్టకు జగన్ రెడ్డి అవినీతి, ధనదాహం, అధికార పిచ్చి

- ధ్వజమెత్తిన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి

13లో

### తప్పులన్నీ మీరు చేసి కూటమి ప్రభుత్వంపై నిందలా?

- విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మండిపాటు

11లో

### చెల్లెలి ఆస్తి దోచుకున్న దుర్మార్గుడు జగన్ రెడ్డి

- మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టీకరణ

12లో

### ప్రజలకు సమస్య వస్తే నాయకుడు స్పందించాలి

- రీచ్‌ల్లో యంత్రాలతో తవ్వితే కఠిన చర్యలు
- మంత్రి నారాయణ స్పష్టీకరణ

10లో

### పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు

- గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- బీటీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమాల్లో మంత్రి సంధ్యారాణి

6లో

## ఈవీ రంగానికి అనంతపురం వ్యూహాత్మక ప్రదేశం

# పెట్టుబడులు పెట్టండి

- స్మార్ట్ సిటీలు, గ్రామీణ విద్యుదీకరణ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం వహించండి
- టెస్లాకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆహ్వానం
- సంస్థ కేంద్ర కార్యాలయంలో సీఎఫ్ఓ వైభవ్ తనేజాతో లోకేష్ భేటీ

3

## వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

- ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ హెచ్చరిక
- వన్యప్రాణుల సంరక్షణకు ట్రోల్ ఫ్రీ నెంబర్ 18004255909 ఏర్పాటు
- అటవీ శాఖ యాంటీ పోచింగ్ సెల్ రూపొందించిన పోస్టర్ విడుదల

10

## నాడు వైవీ సుబ్బారెడ్డి అండతో డీఎస్పీగా ప్రమోషన్

- పేదల ఇళ్లస్థలాలు కొట్టేసి, అధిక వడ్డీలతో కాల్‌మనీ దందా
- నేటికీ తీరుమార్చుకోకుండా సీఎం, మంత్రులపై గూఢచర్యం
- ఎస్సీ కులానికి చెందిన వ్యక్తిపై గతంలో అప్పటి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, అనుచరుల దౌర్జన్యం



- వైసీపీ నేతల కబ్జాలో దేవాదాయ భూములు, సహకరిస్తున్న అధికారులు
- టీడీపీ కేంద్రకార్యాలయంలో వెల్లువెత్తిన వినతులు
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మంత్రి డోలా, నేతలు

9

## ప్రతి బాధితుడికీ పరిహారం అందించాం

- అర్హులైన బాధితులు ఇప్పుడైనా దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి సాయం అందజేస్తాం
- రెవెన్యూ శాఖ ప్రత్యేక సీఎస్ సిసోడియా వెల్లడి

8

## వైసీపీ ప్రభుత్వ రహస్య జీవోలన్నీ వెలుగులోకి

- అన్నిటినీ జీవోఐఆర్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి
- సంబంధిత అధికారులకు కూటమి ప్రభుత్వ ఆదేశం

11

చైతన్యరథం

# తప్పు జరిగితే ఒప్పుకోను!

- మద్యం.. ఇసుక విషయంలో స్పష్టంగా ఉన్నా
- క్షేత్రస్థాయిలో పాలసీ అమలు బాధ్యత మీదే...
- బెల్ట్ షాపులపై భారీ పనిష్మెంటివ్వండి...
- మొదటిసారి తప్పునకు రూ.5లక్షల ఫైన్
- తప్పు రిపీట్ చేస్తే పర్మిషన్ క్యాన్సిల్..
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి హెచ్చరిక



అమరావతి (చైతన్య రథం): మద్యం పాలసీ, ఇసుక విషయంలో ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ఉందని... దాన్ని క్షేత్రస్థాయి వరకు సక్రమంగా అమలయ్యే లా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మద్యం ధరలు, ఇసుక లభ్యత, సరఫరాపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సమీక్ష నిర్వహించారు. కొత్త మద్యం పాలసీ అమలు విధానాన్ని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. మద్యం ధరల విషయంలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి, మద్యం షాపుల్లో ఎవరైనా ఎమ్మార్పీ ధరలకు మించి ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా ఉపేక్షించవద్దని అధికారులను ఆదేశించారు. ఎంఆర్పీకి మించి మద్యం అమ్మకాలు జరిపినట్లు రుజువైతే మొదటిసారి రూ.5 లక్షలు ఫైన్ వేయాలని, తరువాత కూడా తప్పు చేస్తే సదరు షాపు లైసెన్స్ రద్దు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బెల్ట్ షాపులను అనుమతించవద్దని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, లిక్కర్ షాపుల యజమానులు ఎవరైనా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తే వారిపైనా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బెల్ట్ షాపులకు మద్యం అమ్మే లిక్కర్ షాపులకు మొదటిసారి తప్పుచేస్తే రూ.5 లక్షలు అపరాధ రుసుము విధించాలని, మళ్లీ నిబంధనలు ఉల్లంఘిస్తే వారి లైసెన్స్ రద్దు చేయాలని సీఎం ఆదేశించారు. ఇతర ప్రాంతాలనుంచి వచ్చే మద్యంపై కఠినంగా ఉండాలన్న సీఎం, ఎన్‌డీపీ (నాన్ డ్యూటీ పెయిడ్) లిక్కర్ రాకుండా చూడాలన్నారు. అదే విధంగా ఐడీ (ఇల్లీసిట్ డిస్టిల్డ్) లిక్కర్ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించిన ముఖ్యమంత్రి, ప్రతి షాపులో సీసీ కెమేరాలు ఉండేలా చూడాలని, ఫిర్యాదుల కోసం ఒక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ రెండు వ్యవస్థల పర్యవేక్షణకు సెంట్రల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ.. ప్రతి షాపు వద్ద మద్యం ధరల పట్టిక తప్పకుండా ఉండేలా చూడాలన్నారు. మద్యం షాపుల వద్ద ఆకస్మిక తనిఖీలు, మద్యం అక్రమ నిల్వలపై దాడులు చేయాలని సూచించారు. అనంతరం ఇసుక లభ్యత, సరఫరా అంశాలపై తాజా పరిస్థితిని సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. ఇసుక లభ్యత పెంచాలని, అన్ని రీచ్‌ల నుంచి ఇసుక సులభంగా తీసుకువెళ్లేందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. పొరుగు రాష్ట్రాలకు ఒక్క లారీ ఇసుక కూడా తరలిపోవడానికి వీల్లేదంటూ.. ఇసుక విషయంలో ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే మొదటగా సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇసుక విషయంలో తప్పులు జరిగితే ముందుగా అధికారులపైనే చర్యలు ఉంటాయని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి, ప్రజల జేబులు గుల్ల చేసేలా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించాల్సిన పనిలేదని అధికారులకు స్పష్టం ఆదేశాలిచ్చారు.

## సీఎం చంద్రబాబుతో అదానీ బృందం చర్చలు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అదానీ గ్రూప్స్ ప్రతినిధి బృందం సోమవారం మర్యాదపూర్వకంగా కలిసింది. వివిధ అంశాలపై ముఖ్యమంత్రితో చర్చలు జరిపారు. అనంతరం సీఎం చంద్రబాబు తన 'ఎక్స్' వేదికపై పోస్ట్ చేస్తూ.. 'రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనువైన వాతావరణంపై అదాని ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ ఎండి రాజేష్ అదానీ, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్ ఎండి అదానీ కరణ్ సారథ్యంలోని అదానీ గ్రూప్స్ ప్రతినిధి బృందం చర్చించింది. ఓడరేవులు, మైనింగ్, రింగ్ రోడ్, ఐటీ, టూరిజం మరియు ఏఐవంటి కీలక రంగాలలో రాష్ట్రవ్యాప్తంగా సమగ్రవృద్ధిని సాధించగల సామర్థ్యమున్న ప్రాజెక్టులపై ఆసక్తికరమైన చర్చలు జరిగాయి. అమరావతి పునర్నిర్మాణం, స్వర్ణాంధ్రప్రదేశ్‌పై ప్రభుత్వ విజన్‌పట్ల వారి నిబద్ధతను వ్యక్తం చేయడం సంతోషం' అంటూ పోస్ట్ చేశారు.

## తొలి దీపం అక్కడే!

### సోంపేటలో పథకాన్ని ప్రారంభించనున్న సీఎం

శ్రీకాకుళం (చైతన్య రథం): మహిళా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సార్వత్రిక ఎన్నికలలో చంద్రబాబు ఇచ్చిన హామీలో అత్యంత కీలకమైంది ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం. దీపావళి కానుకగా నవంబర్ 1నుంచి దీపం పథకాన్ని ప్రారంభిస్తున్నట్టు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో నవంబర్ 1న శుక్రవారం శ్రీకాకుళం పర్యటనకు వెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. అక్కడే దీపం పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి జిల్లా అధికారులకు సమాచారం అందినట్టు తెలుస్తోంది. శుక్రవారం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని సోంపేటలో ప్రారంభించనున్నారు. సీఎం పర్యటనకు సంబంధించి సభాస్థలి ఏర్పాట్లను ఎమ్మెల్యే బెందాళం అశోక్, ఇన్చార్జి ఆర్డీవో కృష్ణమూర్తి చూస్తున్నారు.

## పేదల ఇళ్లకు స్థలమిస్తా

- ముఖ్యమంత్రి వద్ద వృద్ధురాలి ఉదారత
- అభినందించిన చంద్రబాబు నాయుడు

అమరావతి (చైతన్య రథం): పేదల కోసం ప్రభుత్వం నిర్మించే ఇళ్లకు స్థలమిచ్చేందుకు సత్తెనపల్లికి చెందిన వృద్ధురాలు ముందుకొచ్చారు. తమ గ్రామంలోని 15 పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్లు నిర్మిస్తే, అందుకు తాను తన సొంతస్థలం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపారు. పల్నాడు జిల్లా నకరికల్లు మండలం కమ్మవారిపాలానికి చెందిన నరిశెట్టి రాజమ్మ సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసి వరద బాధితుల సహాయార్థం చెక్కు అందించారు. ఈ నేపథ్యంలో తమ గ్రామంలో ఇళ్లులేని పేద కుటుంబాలున్నాయని, వారికి ప్రభుత్వం తరపున ఇళ్లు మంజూరు చేస్తే అందుకు అవసరమైన 2 లేదా 3 సెంట్ల చొప్పున స్థలం సమకూర్చుతానని తెలిపారు. త్వరలో గృహ నిర్మాణ పథకం ప్రారంభమవుతుందని, ఆ సమయంలో అధికారులు సంప్రదిస్తారని సీఎం చంద్రబాబు ఆమెతో అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణానికి స్థలం ఇచ్చేందుకు ఉదారంగా ముందుకొచ్చిన రాజమ్మను సీఎం చంద్రబాబు అభినందించారు.




ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని,

విజనరీ లీడర్ మన చంద్రన్న




విజన్ 2020 - సైబరాబాద్ సృష్టి - ఉద్యోగాల విప్లవం

1. 1998లో హైటెక్ టవర్ నిర్మించిన చంద్రన్న
2. 30 లక్షల ఉద్యోగాలు, ఉపాధి కల్పించిన సైబరాబాద్
3. ఉమ్మడి ఏపీలోని ప్రతి పల్లె నుండి ఉద్యోగాలు, ఉపాధి పొందిన యువత
4. 2023-24లో 2.7 లక్షల కోట్ల ఐ.టీ. ఎగుమతులు
5. తెలంగాణ ప్రభుత్వ ఆదాయంలో 60% హైదరాబాద్ నుండే
6. హైదరాబాద్ ఆదాయంతోనే తెలంగాణలోని అన్ని జిల్లాల అభివృద్ధి
7. విజన్ 2020తో మరో సింగపూర్ అయిన హైదరాబాద్.



చైతన్యరథం

## ఏవియేషన్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు..

# ఏపీ ఎంతో అనుకూలం

- అలయెన్స్ టెక్సాస్ తరహా ప్రాజెక్టులకు అనువుగా ఏపీ తీరప్రాంతం
- రాస్ పెరోట్ జూనియర్‌తో రాష్ట్ర మంత్రి లోకేష్ భేటీ
- ఏపీ అభివృద్ధి ప్రాజెక్ట్‌ల్లో భాగం పంచుకోవాలని వినతి



డల్లాస్ (యుఎస్ఏ): పెరోట్ గ్రూప్ అండ్ హిల్‌వుడ్ డెవలప్‌మెంట్ చైర్మన్ రాస్ పెరోట్ జూనియర్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్‌శాఖల మంత్రి నారా లోకేష్ డల్లాస్‌లో భేటీ అయ్యారు. రియల్ ఎస్టేట్, టెక్నాలజీ, డాటా సెంటర్, ఎనర్జీ రంగాల్లో విభిన్న పోర్ట్‌ఫోలియోలను పెరోట్ జూనియర్ పర్యవేక్షిస్తున్నారు. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య ప్రాజెక్టుల్లో ఆయన అగ్రగామిగా ఉన్నారు. అలయన్స్ టెక్సాస్‌తో సహా అమెరికాలోని కొన్నివిజయ వంత మైన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లో పెరోట్ కీలక భూమిక వహించారు. 27,000 ఎకరాల మాస్టర్-ప్లాన్డ్ కమ్యూనిటీ అలయన్స్ టెక్సాస్‌ను అభివృద్ధి చేయడంలో రాస్ పెరోట్ జూనియర్ విశేషమైన గుర్తింపు పొందారు. రియల్ ఎస్టేట్, లాజిస్టిక్స్ ఏవియేషన్ రంగాల్లో పెరోట్ రూపొందించిన వెంచర్లు అమెరికాలో బిలియన్ల డాలర్ల మేర ఆర్థికవ్యవస్థపై ప్రభావాన్ని చూపాయి. తన ప్రాజెక్ట్‌ల్లో అధునాతన సాంకేతికతలు, అంతరిక్ష ఆవిష్కరణలతో పెరోట్ సరికొత్తట్రెండ్ సృష్టించారు. ఆయనతో అమెరికాలోని డల్లాస్ నగరంలో మంత్రి లోకేష్ సమావేశమై ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లా డుతూ... ఇన్నోవేటివ్ రియల్ ఎస్టేట్ అండ్ పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య ప్రాజెక్టుల్లో మీ వినూత్న విధానాలు మా రాష్ట్ర ఆర్థిక వృద్ధి కి, స్థిరత్వానికి తోడ్పడతాయి. మీదార్శనిక ప్రాజెక్టులైన అలయన్స్ టెక్సాస్ వంటివి ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల వృద్ధి వ్యూహంతో బాగా సరిపోతాయి. అలయన్స్ టెక్సాస్ తరహాలో పారిశ్రామిక, లాజిస్టిక్ పార్కులను అభివృద్ధి చేయడానికి ఏపీలోని తీరప్రాంతంలో అనువైన వాతావరణం నెలకొని ఉంది. ఏపీలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం వహించే అంశాన్ని పరిశీలించండి. స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులు, పెద్ద పట్టణాల అభివృద్ధిలో సహకారం అందించాలని మంత్రి లోకేష్ కోరారు.

విశాఖపట్నంలో ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. ఏరోస్పేస్ టెక్నాలజీలో ఆంధ్రప్రదేశ్ ఆకాంక్షలు నెరవేర్చడం, ఏవియేషన్ హబ్‌గా అభివృద్ధి చేయడంలో మీ అనుభవం,సహకారం మాకు ఎంతగానో ఉపయోగపడతాయి. మా ఆకాంక్షలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌ను ఏర్పాటు చేయడానికి భాగస్వామ్యం వహించే అంశాన్ని పరిశీలించండి. విశాఖలో డాటా సెంటర్ ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టం ఉంది. ఈ రంగాల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మక ప్రదేశం. నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్, ఏరోస్పేస్‌లో గ్లోబల్ ప్లేయర్లను ఆకర్షించడానికి మీ వంటి అనుభవజ్ఞుల నైపుణ్యం మాకు ఉపయోగపడుతుంది. వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో పోర్టులు, హైవే లు, పట్టణాభివృద్ధి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పీపీపీ ప్రాతిపదికన భాగస్వామ్యం వహించే అవకాశాలను పరిశీలించాల్సిందిగా పెరోట్ జూనియర్‌ను మంత్రి లోకేష్ కోరారు. మంత్రి లోకేష్ వెంట బృందం సభ్యులు కార్తికేయ మిశ్రా, సాయికాంత్ వర్మ ఉన్నారు.

---

## ఈవీ రంగానికి అనంతపురం వ్యూహాత్మక ప్రదేశం...

# పెట్టుబడులు పెట్టండి

- స్మార్ట్ సిటీలు, గ్రామీణ విద్యుదీకరణ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం వహించండి
- టెస్లాకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆహ్వానం
- సంస్థ కేంద్ర కార్యాలయంలో సీఎఫ్ఓ వైభవ్ తనేజాతో లోకేష్ భేటీ

ఆస్టిన్(యుఎస్ఏ): ఆస్టిన్‌లోని టెస్లా కేంద్ర కార్యాలయాన్ని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. అంతర్జాతీయంగా ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ రంగంలో జగజ్జేతగా ఉన్న టెస్లా.. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి గల అవకాశాలపై టెస్లా సీఎఫ్ఓ వైభవ్ తనేజాతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎఫ్ఓ వైభవ్ తనేజా మాట్లాడుతూ... ఎలక్ట్రిక్ వాహనాలు, క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్, బ్యాటరీ స్టోరేజిలో తమ సంస్థ గ్లోబల్ లీడర్‌గా ఉందని తెలిపారు. ఇంటి నుండి గ్రిడ్ వరకు బ్యాటరీ పవర్ స్టోరేజి పరికరాలు, సోలార్ ప్యానల్స్, సోలార్ షింగిల్స్, డ్రైవింగ్ ఇన్నొవేషన్, మోడల్-3, పవర్ వాల్ వంటి ఉత్పత్తుల ద్వారా ఇంధనరంగంలో స్థిరమైన వృద్ధి సాధిస్తున్నట్లు చెప్పారు. గత ఏడాది 18.8 శాతం వృద్ధి సాధించి 832 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో 97బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించినట్లు తెలిపారు.

మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వాన 2029 నాటికి ఏపీలో 72 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. మా లక్ష్యసాధనకు టెస్లా వంటి అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల సహాయ,సహకారాలు అవసరమన్నారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నపుడు ఆటోమొబైల్ పరిశ్రమ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు, కియా, హీరో మోటార్స్ వంటి కంపెనీలను రాష్ట్రానికి రప్పించారు. ఇప్పుడు ఎలక్ట్రికల్ వెహికల్స్ తయారీ, రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ రంగాలపై ఆయన దృష్టిసారించారు. టెస్లా ఈవీ తయారీ, బ్యాటరీ ఉత్పత్తుల యూనిట్ల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా వ్యూహాత్మకంగా ఎంతో అనుకూల ప్రదేశంగా ఉంటుంది.

ప్రగతిశీల నాయకత్వంలో పరిశ్రమలకు అనుకూలమైన సులభతరమైన విధానాలు ఏపీలో అమలు చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా సౌరశక్తి నిల్వ వ్యవస్థలు, ముఖ్యంగా స్మార్ట్ సిటీలు, గ్రామీణ విద్యుద్దీకరణకు సౌర ఫలకాలను అమర్చడంలో భాగస్వామ్యం వహించండి. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ ఆశయాలకు అనుగుణంగా రెన్యువబుల్ ఎనర్జీపై దృష్టిసారిస్తే సహకారం అందిస్తాం. ఆంధ్రప్రదేశ్‌కు రాబోయే డేటా సెంటర్, ఐటీ హబ్‌లకు వినూత్న బ్యాటరీ పవర్ స్టోరేజి పరిష్కారాలు అవసరం.

టెస్లా.. ఏపీకి వస్తే ఈ రంగంలో కీలకపాత్ర వహించే అవకాశం ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం, సూపర్‌చార్జింగ్ టెక్నాలజీ అమలులో భాగస్వామ్యం వహించండి. ఆర్ అండ్ డి, ఇన్నో వేషన్‌లో కీలక పాత్ర పోషిస్తూ, స్థిరమైన ఇంధన పరిష్కారాలపై దృష్టి సారించిన టెస్లా... ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీ పార్కులను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. మంత్రి వెంట ప్రతినిధి బృందం సభ్యులు కార్తికేయ మిశ్రా, సాయికాంత్ వర్మ ఉన్నారు.

---

## ప్రతి ఇంటా

# పారిశ్రామికవేత్త

- లక్ష్య సాధనకు శాఖలన్నీ సమాయత్తం కావాలి
- సమన్వయ సమావేశంలో మంత్రి కొండపల్లి సూచన




అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అవతరించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షల మేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థతో అనుసంధానమైన అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయా శాఖల అధికారులతో మంత్రి సమన్వయ సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో స్వయం సహాయ సంఘాల్లో ఉన్న సభ్యులను సూక్ష్మ, చిన్న పారిశ్రామికవేత్తలుగా మార్చడంలో భాగంగా తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వారిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్నారు. ప్రభుత్వ ఆశయాన్ని అమలుచేసే క్రమంలో ఉన్న అడ్డంకులను తొలగించి.. అందుకు అనుగుణంగా తక్షణ చర్యలు తీసుకునేందుకు ప్రతినెల సమావేశం కావాలని నిర్ణయించారు.

సమావేశంలో సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల సంస్థ సీఈఓ. నందని సలారియా, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ. జి శేఖర్‌బాబు, జాతీయ చిన్నతరహా పరిశ్రమల సంస్థ, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్, జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ, మత్స్య, ఉద్యానవన, వ్యవసాయ, పశుగణాభివృద్ధి శాఖల అధికారులతోపాటు, నాబార్డ్, కైతీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొని ఆయా శాఖలతో అనుసంధానమైన పథకాల గురించి వివరించారు.

---

# ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

- అధికారులకు మంత్రి కొలుసు ఆదేశం
- పోతిరెడ్డిపల్లిలో మంత్రి పర్యటన
- రూ.10 లక్షలతో సీసీ రోడ్లు మంజూరు

నూజివీడు/ ఏలూరు (చైతన్య రథం): ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక చొరవచూపాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార మంత్రి కొలుసు పార్థసారథి సూచించారు. నూజివీడు రూరల్ మండలం పోతిరెడ్డిపల్లిలో సోమవారం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పర్యటించి స్థానికుల సమస్యలు తెలుసుకొని పరిష్కారంపై సంబంధిత అధికారులతో చర్చించారు. పలువురు గ్రామ ప్రజలు వివిధ సమస్యలపై అందించిన వినతులను స్వీకరించారు. పోతిరెడ్డిపల్లిలో రూ.10లక్షలతో 2 సీసీ రోడ్లు మంజూరు చేశామన్నారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటుపై సంబంధిత డిఇతో మాట్లాడి వారంలో ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామస్థులు కోరిన చేతిపంపు విషయంపై స్పందిస్తూ.. పంపు ఎక్కడ వేయాలో నిర్ణయించుకుని ఎంపీడీవోకు చెప్తే.. మంజూరు చేస్తామన్నారు. గ్రామ సమీపంలోని అట్ల ఫ్యాక్టరీ నుంచి వచ్చే విషపూరితమైన నీరు చెరువులో కలుస్తోందని వచ్చిన ఫిర్యాదుపై మంత్రి స్పందిస్తూ సంబంధిత ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఆర్డీవో, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఇకపై ఫ్యాక్టరీలో నీటిని శుద్ధిచేసే యంత్రాలు ఏర్పాటు చేసుకోవాలని, శుద్ధిచేసిన నీటిని మాత్రమే బయటకు వదలాలని హెచ్చరించారు. అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవన్నారు. గ్రామ పడమర ప్రాంత రోడ్డు సమస్యను స్థానిక తహశీల్దారు, విఆర్ఓలు పరిశీలించి సమస్య పరిష్కరిస్తారని మంత్రి హామీ ఇచ్చారు. ఎస్సీ స్మశానవాటికకు సంబంధించిన రహదారి విషయంపై మంత్రి స్పందిస్తూ ఇందుకు సంబంధించిన 29 సెంట్ల భూమి విషయంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడతానని, అదేవిధంగా స్థానికంగా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు బి.సుబ్బారావు,స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్‌కు రేమండ్ గ్రూప్ రూ.2 కోటి






అమరావతి (చైతన్య రథం): వరద బాధితులకు చేయూతనిచ్చేందుకు సహృదయ నేస్తాలు స్పందిస్తున్నాయి. ముఖ్యమంత్రి సహాయ నిధికి దాతలు విరాళాలు అందిస్తున్నారు. సీఎం చంద్రబాబుని సోమవారం సచివాలయంలో కలిసి పలువురు చెక్కులు అందించారు. రేమండ్ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ సింఘానియా రూ.2 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించారు.

అలాగే, బ్యాంక్ ఆఫ్ బరోడా జోనల్ హెడ్ జనరల్ మేనేజర్ రితేష్ కుమార్, జోనల్ డిప్యూటీ మేనేజర్ సుధాకర్ రూ.కోటి, గంగవరపు విజయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రూ.65 లక్షలు, రాష్ట్రీయ సేవా సమితి తరపున జనరల్ సెక్రటరీ వెంకటరత్నం, జాయింట్ సెక్రటరీ డాక్టర్ మమత, ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు, సాయిబాబా రూ.50 లక్షలు, ఎన్ఆర్ఐ మద్దిపట్ల కృష్ణా రూ.10 లక్షలు, ధామస్య రూ.1.75 లక్షలు, కొర్రపాటి సురేంద్ర రూ.1.5 లక్షల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించారు. తులసీ కృష్ణమూర్తి రూ.లక్షా 18 వేలు, కె.రమేష్ రూ.లక్షా 116, కె.నారాయణ రూ.లక్ష, ఎస్ఎల్ఎన్ శాస్త్రి రూ.70వేలు, కోలా మన్మధరావు రూ.50 వేలు, విజయవాడ పడమటలోని విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రూ.50 వేలు, నరేంద్ర రూ.50 వేలు, రాజశేఖర్ రూ.50 వేలు, కోనేరు వెంకటరామ్ రూ.25 వేలు సీఎం సహాయ నిధికి అందించారు. వీరిని సీఎం చంద్రబాబు అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు.


























ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ టెస్లా కేంద్ర కార్యాలయ సందర్శన కోసం అమెరికాలోని ఆస్టిన్ నగరానికి చేరుకున్న రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌కు ఎయిర్ పోర్టులో స్వాగతం పలికిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు.











# పేదల పెన్నిధికి నిరుపేద చిరు కానుక

- అభిమాన నేతకు రేఖాచిత్రమిచ్చిన విద్యార్థిని
- ఆనందంతో మురిసిపోయిన సీఎం చంద్రబాబు






అమరావతి (చైతన్య రథం): తన అభిమాన నాయకుడిని నేరుగా కలిసి తీపి జ్ఞాపికను అందించింది ఓ విద్యార్థిని. విజయవాడ పడమట విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థిని లాస్యకు చంద్రబాబు అంటే అంతులేని అభిమానం. సహజంగానే కళాకారిణి అయిన లాస్య చంద్రబాబు రేఖాచిత్రాన్ని గీసి.. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రికి బహూకరించింది. చిన్నారి అభిమానాన్ని, కళను చూసి చంద్రబాబు మురిసిపోయారు. 'సంపద సృష్టించి పేదవారికి పంచే పెన్నిధికి ఒక పేద విద్యార్థి ఇచ్చే చిరుజ్ఞాపిక' అంటూ చిత్రంపై లాస్య రాయడాన్ని చూసి చంద్రబాబు మరింత ముగ్ధులయ్యారు. లాస్యను ప్రేమతో దగ్గరకు తీసుకుని.. 'బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలి' అంటూ చిన్నారిని చంద్రబాబు ప్రోత్సహించారు.

# పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు

- గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- సీఎం చంద్రబాబుతోనే పల్లెలకు పూర్వ వైభవం
- గ్రామాల్లో రోడ్లకు మహర్దశ
- 125 రోజుల్లో రూ.4,500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం
- బీటీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమాల్లో మంత్రి సంధ్యారాణి




సాలూరు (చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతుందని రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమం, గిరిజనశాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం కూర్మరాజుపేట, కొత్తవలస పంచాయతీల పరిధిలోని చంద్రపువలస, చిన్నవలస, గుండ్రపువలస గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమంలో సోమవారం మంత్రి సంధ్యారాణి పాల్గొ న్నారు. ఈకార్యక్రమంలో భాగంగా రూ.1.60 కోట్లతో చంద్రపువలస నుండి ముగడవలస వరకు, రూ.50 లక్షలతో చిన్నయ్యవలస నుండి పునికిలవలస జంక్షన్ వరకు, రూ.1.55కోట్లతో గుండ్రపువలస నుండి ఖరాసువలస వరకు.. మొత్తం రూ.3.65 కోట్ల రూపాయల నిధులతో బీటీ రోడ్ల నిర్మాణానికి మంత్రి శంకుస్థాప నలు చేసారు. దాగరవలస నుండి ఎగువ దాగరవలస వరకు రూ.2.80కోట్లతో నిర్మించిన రోడ్డును ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తోందన్నారు.

గ్రామాల్లోని ప్రజల మౌలిక వసతులకు ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్య క్రమాలను చేపడుతోందన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఏర్పడిన 125రోజుల్లోనే రూ 4,500 కోట్లతో 30వేల పనులకు శ్రీకారం చుట్టిందని, ఇందులో భాగంగా 3వేల కి.మీ. మేర సిమెంట్ రోడ్ల నిర్మాణం, 500కి.మీ. మేర బీటీ రోడ్ల నిర్మాణం జరగ నుందని చెప్పారు. ఎక్కడైనా సమస్యను గుర్తించిన వెంటనే దానిని పరిష్కరిస్తున్నామన్నారు. మొదటి దఫా పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారు లను మంత్రి ఆదేశించారు. త్వరలోనే రెండవ దఫా నిధులను కేటాయించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి భారతదేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం సీఎం చంద్రబాబుకే సాధ్యమన్నారు.

## దశలవారీగా హామీల అమలు

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా నెరవేరు స్తున్నామన్నారు. మహిళలకు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేస్తామని మంత్రి సంధ్యారాణి తెలిపారు. గత ప్రభుత్వ తప్పిదాలవల్ల రాష్ట్రంలో అభి వృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. అసమర్థ పాలనతో అన్ని రంగాలను, వ్యవస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. గ్రామ పంచాయతీల్లో సర్పంచులకు అధికారం లేకుండా చేయడమే కాకుండా, అభివృద్ధి లేమికి వారిని బాధ్యులను చేసిందని విమర్శించారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సర్పంచ్‌లకు పూర్తి అధికారాలిచ్చి, గౌరవం కల్పించిందని మంత్రి సంధ్యా రాణి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేదల ఇంట 'దీపపు' వెలుగులు




పేద ప్రజలకు కొండంత అండగా, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా అన్న ఎన్టీఆర్ నిలిస్తే ఆయన బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పయనిస్తూ ఆంధ్రప్రదేశ్‌ని పేదరికంలేని రాష్ట్రంగా నిలిపేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్నారు. రాష్ట్ర ప్రగతికి అసలైన కొలమానం సంక్షేమపథకాలే. సమర్ధవంతంగా అమలవుతున్న సంక్షేమపథకాలే రాష్ట్రాభివృద్ధికి సూచికలు.సంక్షేమంతోపాటు అభివృద్ధినీ సమపాళ్లలో అందించినప్పుడే రాష్ట్రంసుభిక్షంగా ఉంటుంది. ప్రజలు సంతోషంగా ఉంటారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్లుగా పరిపాలన సాగిస్తుంది.

పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం సంక్షేమానికి, మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వస్తోంది. మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యమని భావించిన చంద్రబాబు, డ్వాక్రా సంఘాలు, మహిళల పేరుమీద ఇళ్లపట్టాలు, ఇంటి నిర్మాణం, భూమి కొనుగోలువంటి ఎన్నో పథకాలు ఆచరణాత్మకంగా అమలు చేసి చూపించారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళా సాధికారతతో ఇంటింటినీ, గ్రామ గ్రామాన్నీ ఆర్థికంగా పరిపుష్టం చేసేందుకు ఏర్పాటు చేయించిన 'డ్వాక్రా' సంఘాలు తెలుగునాట ఊరూరా విప్లవాన్నే తీసుకువచ్చాయి. 'లింగ వివక్షలేని సామాజిక న్యాయం' నినాదంతో 1997లో 'మహిళాభివృద్ధి ప్రత్యేక సంవత్సరం'గా ప్రకటించి అభివృద్ధికోసం చేసే ఖర్చులో మూడోవంతు మహిళల కోసం ఖర్చు చేయాలన్న నిబంధన పెట్టారంటే మహిళాభ్యుదయం పట్ల చంద్రబాబుకి ఎంతటి నిబద్ధతో అర్థం చేసుకోవచ్చు. మహిళా శక్తిని మహాశక్తిగా చేయాలని, పేదవారిని ధనికులుగా చేయాలనే దృఢ సంకల్పంతో 2024 ఎన్నికలవేళ సూపర్ సిక్స్ పథకాలకు శ్రీకారం చుట్టారు. అధికారం చేపట్టగానే ఒక్కో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది.

ఎన్డీఏ కూటమి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన కీలక హామీల్లో ఒకటి-ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం. కట్టెల పొయ్యితో తన తల్లివద్ద కష్టం మరే మహిళకు రాకూడదని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు 'దీపం'పథకం ప్రవేశపెట్టారు. దీపం పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశారు. నేడు వంటింటిపై భారం తగ్గించడంలో ముందడుగుగా మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వబోతున్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచడమే కాకుండా ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.

### 1కోటి 47 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు లబ్ధి

ఎక్కడా లోటుపాట్లకు తావులేకుండా, ఎక్కడా ఇబ్బంది లేకుండా పగడ్బందీగా పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం విధి విధానాలు రూపొందించింది. మూడు ఉచిత సిలిండర్లు పంపిణీతో పేద ప్రజల ఇళ్లల్లో అసలయిన దీపావళి వెలుగులు నింపబోతున్నారు.

ఈనెల 29 ఉదయం 10 గంటలు నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ప్రారంభం కానుంది. అక్టోబర్ 31వ తేదీ దీపావళి సందర్భంగా తొలి ఉచిత గ్యాస్ సిలిండర్‌ను సరఫరా చేయనున్నారు. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబం ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్‌ను పూర్తి ఉచితంగా పొందవచ్చు. గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకుని డెలివరీ పొందిన 48 గంటల్లో డి.బి.టి. ద్వారా మొత్తం సొమ్ము రాయితీ లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్‌లో నేరుగా జమ అవుతుంది. రాష్ట్రంలోని 1కోటి 47 లక్షల తెల్లరేషన్ కార్డు కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర రూ.894.92గా ఉండగా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లతో ఒక్కో కుటుంబానికి రూ.2684 లబ్ధి చేకూరుతుంది. రాష్ట్రంలోని 1కోటి 47 లక్షల తెల్ల రేషన్ కార్డుదారులకుగాను ఏడాదికి రూ.2684 కోట్లు రూపాయల ఆర్థిక భారం కూటమి ప్రభుత్వం భరించక తప్పదు. మహిళలకు సంబంధించి ఆస్తి హక్కు నుంచి విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్ల వరకు తెలుగుదేశం పార్టీ ఎన్నో కార్యక్రమాలు అమలు చేసింది. నేడు మూడు పార్టీల కూటమి ప్రభుత్వంలో సైతం మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఆర్థిక సమస్యలు ఉన్నా ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేయడం మహిళా సంక్షేమం, గౌరవం, భద్రత, ఎదుగుదల పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిని తెలియచేస్తుంది.

- బి సౌజన్య,
అనలిస్ట్

### నిధుల విడుదలకు సర్కారు ఉత్తర్వులు

అమరావతి(చైతన్య రథం): ఉచిత సిలిండర్ల పథకం రాయితీ నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్యాస్ కంపెనీలు, పౌరసరఫరాల శాఖ తెరచిన ఖాతాలో నిధులు జమచేయనున్నారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఒక సిలిండర్ రాయితీ మొత్తం రూ.895కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈమేరకు పౌర సరఫరాల శాఖ ఎక్స్ అఫిషియో కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. ఈనెల 31న ఉచిత సిలిండర్లను ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేయనుంది. మొత్తం మూడు ఉచిత సిలిండర్లకుగానూ రూ.2,684 కోట్ల ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఉచిత సిలిండర్ నిధులను డీబీటీ ద్వారా జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# విద్యుత్ భారం.. జగన్ నిర్వాకమే!

ఐదేళ్ల విధ్వంస పాలన రుచి చూసిన రాష్ట్ర ప్రజానీకం.. జగన్‌ను ఇంటికి పంపించినా.. అతని పాపాలను భారాలుగా ఇంకా మోయాల్సి వస్తోంది. గత ఎన్నికలలో 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం చేసి జగన్‌ను ఇంటికి తరమికొట్టినా.. అసమర్థ జగన్ పాలనా నిర్వాకాన్ని ప్రజలిప్పుడు విద్యుత్ భారాల రూపంలో భరించాల్సి వస్తోంది. 2022-23లో కమిషన్లకు కక్కుర్తిపడి.. అధిక ధరకు బహిరంగ మార్కెట్లో జగన్ విద్యుత్ కొనుగోలు చేసిన నిర్వాకం.. రూ.6,072.86 కోట్ల అదనపు చార్జీలుగా ప్రజలు భారం మోయాల్సిన పరిస్థితి ఏర్పడింది. జగన్ ప్రభుత్వం రాష్ట్రావసరాలకు అనుగుణంగా ప్రతిపాదించిన వీటీపీఎస్, కృష్ణపట్నం మూడో యూనిట్ థర్మల్ విద్యుత్ కేంద్రాలను నిర్లక్ష్యం చేయడంతో డిస్కంలు బహిరంగ మార్కెట్లో అధిక ధరకు విద్యుత్‌ను కొనుగోలు చేశాయి.

2019లో అధికారంలోకి రాగానే.. మునుపటి తెలుగుదేశం ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. కమిషన్లకు కక్కుర్తిపడి లాభదాయకమైన ఒప్పందాలు రద్దు చేయడమే కాకుండా.. బహిరంగ మార్కెట్‌లో అధిక రేట్లకు జగన్ ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు చేసింది. ఆ నిర్వాకమే ఇప్పుడు ప్రజల నెత్తిన ఆరువేల కోట్ల రూపాయల భారమైంది. అధికారాన్ని అడ్డం పెట్టుకుని విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేసిన జగన్... సమర్ధ పాలన సాగిస్తోన్న ఎన్డీయేకు నీతులు చెప్పడం గురువింద చందం. జగన్ దుర్మార్గాన్ని పసిగట్టి ప్రజలు గద్దె దింపేసినా.. అతను చేసిన పాపాలు మెడకు చుట్టుకుని లబోదిబోమంటున్నారు ప్రజలు. జగన్ జమానాలోనే ప్రజలనుంచి అధిక ఛార్జీల వసూలుకు డిస్కంలు అనుమతి కోరినా.. బండారం బయటపడుతుందన్న భయంతో వాయిదాలు వేస్తూ కాలయాపన చేశారు. జగన్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. జగన్‌రెడ్డి పాలనలో ప్రజల సొమ్మును తన అస్మదీయులను అప్పనంగా దోచిపెట్టారు. గతంలో టీడీపీ ప్రభుత్వం చేపట్టిన పీపీఏ విధానాన్ని జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే రద్దు చేశారు. జగన్‌రెడ్డి హయాంలో విద్యుత్ కొనుగోళ్ల విషయంలో ఎక్కడా పారదర్శకత కనిపించదు. జగన్‌రెడ్డి, అప్పటి మంత్రి పెద్దిరెడ్డి అనుసరించిన విద్యుత్ విధానాలవల్లే ప్రజల మెడలకు సర్దుబాటు చార్జీలు గుదిబండలా చుట్టుకున్నాయి. అలాగే, జగన్ రెడ్డి హయాంలోనే తొమ్మిదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. గత ప్రభుత్వ హయాంలోనే వసూలు చేయాల్సిన సర్దుబాటు చార్జీలను వాయిదా వేస్తూ.. చివరికి ఈఆర్సీ కాలపరిమితి ముగుస్తుందనగా సర్దుబాటు ఛార్జీలు వసూలుపై ఇప్పుడు నిర్ణయం తీసుకుంది. జగన్‌రెడ్డి హయాంలో విద్యుత్ శాఖను అక్రమంగా దోచుకుని కోట్లు కూడబెట్టాడు. నేడు ఆ భారం ప్రజలపై పడటంతో.. ఆ దరిద్రాన్ని కొత్త ప్రభుత్వం కడుక్కోవాల్సిన పరిస్థితి వచ్చింది. జగన్‌రెడ్డి పాపాలన్నీ నేడు కూటమి పాలనకు శాపాలై చుట్టుకున్నాయి. అందులో విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు ఒకటి. అయినా.. కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక.. జగన్‌రెడ్డి సాక్షిలో విషప్రచారం చేస్తున్నారు.

ఐదేళ్ల జగన్ అసమర్థ పాలనలో తొమ్మిదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచాడు. చేసిన తప్పుల్ని కప్పిపుచ్చుకుంటూ.. ఎన్డీయే విద్యుత్ విధానంపై బురదజల్లే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. ఈఆర్సీ తాజాగా చేసిన ప్రతిపాదన జగన్‌రెడ్డి నిర్వాకంలోని భాగమే. ఇప్పుడు తల్లికి అన్యాయం చేస్తున్న జగనే.. ఐదేళ్లు ప్రజలకూ అన్యాయం చేశాడు.

2022-23లో విద్యుత్ కొనుగోలు భారాన్ని, ప్రజలనుంచి వసూలు చేసి సర్దుబాటు చేసుకోవడానికి ఈఆర్సీ ప్రతిపాదించింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదిత ఎఫ్‌పీపీసీఏ ఆధారంగా యూనిట్‌కు అదనంగా రూ.1.27 ఛార్జి విధించాలని డిస్కమ్‌లు ఆ రోజే అడిగాయి. ఎఫ్‌పీపీసీఏ ద్వారా విద్యుత్ కొనుగోలు ఖర్చులను తగ్గించేందుకు నాడు నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రతిపాదనకు ఏపీఈఆర్సీ 2023లోనే ఆమోదం తెలిపింది. ప్రజలపై రూ.6,072.86 కోట్ల భారం మోపండని 2023లో ఈఆర్సీకి చెప్పింది జగనే కావడం ఇక్కడ ప్రస్తావనార్హం. ఎన్నికల ఏడాదిలో చార్జీలు పెంచితే ప్రజలు తిప్పికొడతారన్న భయంతో అప్పుడు వాయిదా వేశాడు జగన్. జగన్‌రెడ్డి హయాంలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతోనే నేడు ప్రజలపై విద్యుత్ సర్దుబాటు చార్జీల భారంగా మారాయి. కమిషన్ నిర్ణయం ఆలస్యం కారణంగా మొత్తం భారం కూటమి ప్రభుత్వంలో కట్టాల్సి వస్తోంది. విద్యుత్‌రంగంలో దోచుకోవటానికి నాడు అక్రమ విద్యుత్ కొనుగోళ్లు చేసి, పీపీఏల రద్దు చేసిందే జగన్‌రెడ్డి ప్రభుత్వం. ఏపీ జెన్కోలో విద్యుదుత్పత్తిని తగ్గించి, జగన్‌రెడ్డి బినామీ కంపెనీల నుంచి అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసారు. విద్యుత్‌ను అధిక ధరలకు కొనుగోలు చేసి, దోచుకున్నది జగన్ రెడ్డి ముఠా. మార్కెట్‌లో యూనిట్ రూ.3-4కి దొరుకుతుంటే, యూనిట్ రూ.12 పెట్టి మరీ తమ బినామీల నుంచి విద్యుత్ కొని దోచుకున్నారు. కేవలం విద్యుత్ కొనుగోళ్లు మాత్రమే కాకుండా బొగ్గు కొనుగోళ్ల వ్యవహారం అంతా కూడా రహస్యంగా జగన్‌రెడ్డి, పెద్దిరెడ్డి నడిపించారు. సైకో జగన్ నాడు అనుసరించిన విద్యుత్ విధానాల పాపమే నేడు ప్రజల మెడకు చుట్టుకుంది. నాడు డిస్కంల ప్రతిపాదనలపై వెంటనే స్పందించాల్సిన ఈఆర్సీ, రెండేళ్ల తరువాత స్పందించింది. దీని ఫలితమే విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలు. పాపాలన్నీ జగన్ అండ్ కో చేసి, కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారు. ఇప్పుడు ఏమీ తెలియని నంగనాచిలా జగన్‌రెడ్డి కబుర్లు చెప్తున్నాడు. ఇప్పటికే జగన్ ముఠా చేసిన విద్యుత్ దోపిడీపై విచారణ జరుగుతుంది.

- సాయి కల్యాణ్,
అనలిస్ట్

# ప్రతి బాధితుడికీ పరిహారం అందించాం

- వరద బాధితులకు అపోహలు వద్దు..
- అర్హులైన బాధితులు ఇప్పుడైనా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది
- పరిశీలించి, అర్హులైతే తప్పకుండా సాయం అందజేస్తాం
- సీఎం ఆదేశాలతో బాధితులకు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మెరుగైన సాయం
- ఏ ఒక్కరికీ సాయం రాలేదనే ప్రశ్నే లేకుండా పరిహారం పంపిణీ
- రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా వెల్లడి



అమరావతి (చైతన్యరథం): విజయవాడలో వరదలకు దెబ్బతిన్న ప్రతి బాధితుడికీ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా పరిహారం అందించిందని రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా వెల్లడించారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరద బాధితులు తమకు న్యాయంగా అందాల్సిన పరిహారం పొందడానికి ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పించి, నష్టాన్ని అంచనా వేసి బాధితులకు పరిహారం అందజేసి అండగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో వ్యవహరించి, బాధితుల పట్ల ఎంతో ఉదారంగా వ్యవహరించడమే కాకుండా, ఏ ఒక్క బాధితుడికి కూడా పరిహారం అందలేదన్న మాటే వినిపించకూడదని అధికారులను ఆదేశించారని, ఆయన ఆదేశాల ప్రకారం బాధితులందరికీ పరిహారం అందజేశామని చెప్పారు. వరదల్లో నష్టపోయిన బాధితుల వివరాలన్నీ అత్యంత పారదర్శకంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శించి వారికి పరిహారం అందజేశామన్నారు. మొత్తం రూ.238.38 కోట్లు 1,46,318 మంది బాధితులకు నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేశామని తెలిపారు. వరద పరిహారం పొందాల్సిన బాధితుల్లో చాలా మంది బ్యాంకు ఖాతాల్లో పొరబాట్లు ఉండటం, సరైన వివరాలు అందించకపోవడంతో వాటిని మళ్లీ తనిఖీ చేసి, ఆ పొరబాట్లన్నీ సరిదిద్ది, ఇతర సాంకేతిక సమస్యలను కూడా పరిష్కరించి నేరుగా బాధితుల ఖాతాల్లోనే నగదు జమ చేశామని సిసోడియా తెలిపారు.

### కలెక్టరేట్ లోనే సీఎం మకాం..

విజయవాడకు వరదలు వచ్చిన సమయంలో దేశంలో ఏ ముఖ్యమంత్రి స్పందించని రీతిలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారని చెప్పారు. విజయవాడ కలెక్టర్ కార్యాలయాన్నే సీఎం క్యాంపు కార్యాలయంగా మార్చుకుని 10 రోజుల పాటు రేయింబవళ్లు అక్కడే ఉండి, వరద సహాయక చర్యలను పర్యవేక్షించారని సిసోడియా తెలిపారు. విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో మళ్లీ మామూలు స్థితి వచ్చిన తరువాతే కలెక్టరేట్ వదలి ముఖ్యమంత్రి ఇంటికి వెళ్లారని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రేయింబవళ్లు శ్రమించి వరద బాధితులకు సహాయక చర్యలు అందించారన్నారు.

### నిబంధనలకు మించి సాయం..

వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం మానవతా దృష్టితో వ్యవహరించిందన్నారు. వరద బాధితులకు సాయం అందించడంలో ఉదారంగా వ్యవహరించి, ఎన్.డి.ఆర్.ఎఫ్ నిబంధనలకు మించి సాయం అందించామన్నారు. బాధితులందరికీ ప్రయోజనం చేకూర్చాలన్నదే ప్రభుత్వ ఆశయమని, దానికి అనుగుణంగా ప్రత్యేక జీఓ జారీ చేసేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఏ ఒక్క బాధితుడికీ సాయం అందలేదనే ప్రశ్న తలెత్తకుండా యంత్రాంగం పరిహారం అందజేసిందన్నారు.

### ఇప్పటికీ అవకాశముంది..

వరద బాధితులందరికీ నష్టపరిహారం అత్యంత పారదర్శకంగా అందించామని సిసోడియా వెల్లడించారు. ఇప్పటికైనా సరే అర్హులైన బాధితులకు ఎక్కడైనా పరిహారం అందలేదంటే వారు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశముందని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నష్టం అంచనా వేసే సమయంలో ఇంట్లో లేని బాధితుల ఫిర్యాదుల నమోదుకు మరోసారి అవకాశం కల్పించామన్నారు. బాధితులు తమ పేర్లను నమోదు చేసుకోవడం కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను (గ్రాబఎశ్రీఅషి +తీఅవఝుఅషివ =వఎతీవంయుశ్రీ ూవర్వఎ) ఏర్పాటు చేశామన్నారు. వరద బాధిత ప్రాంతాల్లో బాధితులకు తగినంత న్యాయం చేశామని, బాధితులు కూడా వంద శాతం సంతృప్తి వ్యక్తం చేశారని సిసోడియా తెలిపారు.

### ప్రత్యేక జీఓతో సడలింపులు..

జీఓ నెంబరు 5 ప్రకారం ప్రకృతి వైపరీత్యాల కారణంగా రెండు రోజులు అంతకంటే ఎక్కువ కాలం ఇళ్లు ముంపునకు గురై లేదా దెబ్బతిన్న కుటుంబాలకు మాత్రమే పరిహారం అందజేయడానికి వీలవుతుంది. అయితే దీనివల్ల వరద బాధితులు చాలా మంది నష్టపోయే ప్రమాదముండటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు.. బాధితుల పక్షాన నిలబడి జీఓలో సడలింపులు చేసేలా ఆదేశాలిచ్చారన్నారు. ఎన్.డీ.ఆర్.ఎఫ్. నిబంధనల కిందకు రాని చిరు వ్యాపారులు, ఎం.ఎస్.ఎంఈలు, దెబ్బతిన్న వాహనాలన్నిటికీ పరిహారం అందేలా నిబంధనలకు సడలిస్తూ ప్రభుత్వం జీఓ నెంబరు 13ను జారీ చేసి బాధితులందర్నీ ఆదుకుందని తెలిపారు.

### పెంచిన పరిహారం వివరాలు..

గతంలో మాదిరిగా కాకుండా ఈ వరదల్లో నష్టపోయిన బాధితులకు పరిహారాన్ని ప్రభుత్వం గణనీయంగా పెంచడమే కాకుండా ఆ ప్రకారమే బాధితులకు నష్ట పరిహారం చెల్లించింది. పెంచిన పరిహారం వివరాలు ఇవి:

నీటమునిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఇళ్లకు రూ. 25,000

నీటమునిగిన మొదటి అంతస్తు, అంతకంటే పైఅంతస్తుల ఇళ్లకు రూ. 10,000

చిన్న వ్యాపార (కిరాణా దుకాణాలు, రెస్టారెంట్లు, సర్వీస్ షాపులు మొదలైనవి) షాపులకు రూ. 25,000

రిజిస్టర్డ్ ఎంఎస్ఎంఈలకు (రూ. 40 లక్షల టర్నోవర్) రూ. 50,000

రిజిస్టర్డ్ ఎంఎస్ఎంఈలకు (రూ. 40 లక్షల నుండి రూ. 1.50 కోట్ల టర్నోవర్) రూ. 1,00,000

రిజిస్టర్డ్ ఎంఎస్ఎంఈలకు (రూ. 1.50 కోట్లకు పైగా టర్నోవర్) రూ. 1,50,000

దెబ్బతిన్న రెండు చక్రాల వాహనాలకు రూ. 3,000 చొప్పున

దెబ్బతిన్న మోటరైజ్డ్ మూడు చక్రాల వాహనాలకు (ఆటో రిక్షాలు) రూ. 10,000 చొప్పున

తోపుడు బండికి రూ. 20,000 చొప్పున

### ఉచితంగా మరమ్మతులు, బీమా..

వరదల్లో పాడైపోయిన గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్ వస్తువుల మరమ్మతులు కూడా ప్రభుత్వం ఎలాంటి సర్వీసు ఛార్జీలు లేకుండా బాధితులకు పూర్తి ఉచితంగా వేయించిందని సిసోడియా చెప్పారు. వాహనాలు, దెబ్బతిన్న ఆస్తులకు సంబంధించి బీమా సంస్థలతో మాట్లాడి బాధితులకు 98 శాతం బీమా క్లెయిములు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.

### వదంతులు నమ్మొద్దు..

వరద బాధితులకు పరిహారం అత్యంత పారదర్శకంగా అందించామని, ఇంకా ఎవరికైనా అందకపోతే వారు అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకొచ్చి పరిహారం పొందవచ్చని సిసోడియా చెప్పారు. అయితే కొంతమంది వరద పరిహారంపై చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏ ఒక్క బాధితుడికి కూడా అన్యాయం జరగకుండా చూడాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. ప్రజలు అపోహలను విడనాడాలని సిసోడియా కోరారు.

# తన దుష్టలక్షణాలను ఎదుటివారికి అంటగట్టడం జగన్ ట్రేడ్ మార్క్!

- 2003లో రూ.9లక్షల ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించిన జగన్‌కు.. కొద్దికాలంలోనే రూ.8 లక్షల కోట్ల ఆస్తి ఎలా వచ్చింది?
- జగన్‌ది దోపిడీ ఆస్తే కాని... కష్టార్జితం కాదు.
- దోపిడీ ఆస్తి పంపకంలోనూ తల్లిని కోర్టుకు ఈడ్చిన దుర్మార్గుడు జగన్

| జగన్ అబద్దపు ఆరోపణలు | నిప్పులాంటి నిజాలు |
|---|---|
| చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నది జగన్ ఆరోపణ. | - తల్లి, చెల్లి ద్రోహాన్ని కప్పిపుచ్చే డైవర్షన్ కోసం జగన్‌రెడ్డి సీఎం చంద్రబాబుపై నిందలు వేస్తున్నాడు.<br>- తన అవలక్షణాలను ఎదుటివారికి అంటగట్టడం జగన్ ట్రేడ్ మార్క్ |
| తన బెయిల్ రద్దుకు కుట్ర చేస్తున్నారని జగన్ రెడ్డి ఆరోపణ. | - జగన్ నిజాయితీపరుడైతే పదేళ్లుగా కోర్టుకు హాజరుకాకుండా ఎందుకు తప్పించుకు తిరుగుతున్నాడు?<br>- బందిపోటు బెయిల్ రద్దయితేనే ప్రజల ఇళ్లు దోపిడీకి గురికాకుండా ఉంటాయి. |
| ఆస్తులన్నీ జగన్ కష్టార్జితం. | - 2003లో కేవలం రూ.9 లక్షల ఆదాయపన్ను కట్టిన జగన్‌కు.. ఇంతలోనే రూ.8లక్షల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి?<br>- కొల్లగొట్టింది కష్టార్జితం ఎలా అవుతుంది? |
| చంద్రబాబు తన చెల్లెళ్లకు కష్టార్జితం ఇచ్చాడా? | - తన తండ్రి ఆస్తే కాకుండా, తన కష్టార్జితాన్ని కూడా చంద్రబాబు చెల్లెళ్లకు ఇచ్చారు.<br>- ఏనాడూ చంద్రబాబు తమకు అన్యాయం చేశాడని తన చెల్లెళ్లు రోడ్డెక్కి ఏడ్చిన దాఖలాలు లేవు. |
| చంద్రబాబు వదిలిన విషపు బాణం షర్మిల. | - నీ బంగారం మంచిదైతే స్వర్ణకారులేం చేయలేరుగా? చిన్నాన్నను చంపిన వారికి జగన్ కొమ్ము కాస్తూ... వారిని కాపాడుతున్నాడని నీ పిన్ని, చెల్లి సునీతారెడ్డి రోడ్డెక్కి న్యాయపోరాటం చేస్తున్నారు. దీనికి చంద్రబాబు కారణమని అబద్దాలు చెప్తున్నాడు జగన్. నేడు సొంత తల్లిని కోర్టుకీడ్చిన దుర్మార్గంపై చెల్లి గళమెత్తితే.. దానికీ చంద్రబాబే కారణమని అబద్దాలు చెప్తున్నాడు. తల్లిని కోర్టుకు లాగమని చంద్రబాబు చెప్పారా? నువ్వు నోరు తెరిస్తే చెప్పేవన్నీ అబద్ధాలేనని రాష్ట్ర ప్రజలకు అర్థమైంది. ఇకపై అబద్ధాలతో ప్రజల కళ్లు కప్పలేవు జగన్. |

- కె మునీంద్ర, అనలిస్టు

# నాడు వైవీ సుబ్బారెడ్డి అండతో డీఎస్పీగా ప్రమోషన్

- పేదల ఇళ్లస్థలాలు కొట్టేసి, అధిక వడ్డీలతో కాల్‌మనీ దందా
- నేటికీ తీరుమార్చుకోకుండా సీఎం, మంత్రులపై గూఢచర్యం
- పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలి
- ఎస్సీ కులానికి చెందిన వ్యక్తిపై గతంలో అప్పటి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, అనుచరుల దౌర్జన్యం
- వైసీపీ నేతల కబ్జాలో దేవాదాయ భూములు, సహకరిస్తున్న అధికారులు
- టీడీపీ కేంద్రకార్యాలయంలో వెల్లువెత్తిన వినతులు
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మంత్రి డోలా, నేతలు





అమరావతి (చైతన్యరథం): గతంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వైవీ సుబ్బారెడ్డి సహకారంతో డీఎస్పీగా ప్రమోషన్ పొందిన అధికారి.. నేటికీ వైసీపీ నేతలకు తొత్తుగా వ్యవహరిస్తూ సీఎం చంద్రబాబు పర్యటనలు, ఇతర మంత్రులు, అధికారుల సమాచారాన్ని వైసీపీ నేతలకు అందజేస్తున్నారని.. అతనిపై శాఖాపరమైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన జె. సుధీర్ అనే వ్యక్తి గ్రీవెన్స్‌లో టీడీపీ నేతలకు ఫిర్యాదు చేశాడు. గతంలో అధికారం అండతో పేదల ఇళ్ల స్థలాలు కొట్టేసి, అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి దోచుకుని, కాల్‌మనీ వ్యాపారిలా ప్రజలను ఇబ్బందులకు గురిచేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అర్జీ స్వీకరించిన మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, పార్టీ నేత బుచ్చిరాం ప్రసాద్‌లు విచారించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజావేదిక కార్యక్రమానికి పెద్ద ఎత్తున వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించిన మంత్రి డోలా, ఇతర నేతలు వాటి పరిష్కారానికి కృషి చేశారు.

ప్రకాశం జిల్లా చంద్రశేఖరపురం మండలం నల్లమడుగు గ్రామానికి చెందిన నూరిపోగు సామ్యూల్ అర్జీ ఇస్తూ.. ఎస్సీ మాదిగ కులానికి చెందిన తనను గతంలో వైసీపీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, ఆయన అనుచరులు ఇబ్బందులు పెట్టారని తెలిపాడు. నా పొలం వద్దకు వచ్చి బలవంతంగా పొలానికి ఉన్న కంచెను తొలగించి దౌర్జన్యానికి దిగారు. భూమిపై కోర్టులో స్టే ఆర్డర్ ఉన్నా.. లెక్క చేయకుండా జేసీబీతో కంచెను ధ్వంసం చేశారు. దాంతో రూ. 35 లక్షల వరకు నష్టం వాటిల్లింది. నాడు పోలీసులు లంచం తీసుకుని వైసీపీ నేతలకు వత్తాసు పలికారు. వారిపై కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.





జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఏపీ ఫైబర్ నెట్‌ను సర్వ నాశనం చేశారని, ఛానల్స్‌ను తీసివేయడమే కాకుండా నెలవారీ బిల్లులను పెంచి వినియోగదారులను దోచుకున్నారని, అలాగే ఆపరేటర్లను ఇబ్బంది పెట్టారని, కేబుల్ నెట్‌వర్క్ ఆపరేటర్లను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట మండలం వాడపాలెంకు చెందిన బందారు నరసింహమూర్తి విజ్ఞప్తి చేశాడు.

తెనాలి మండలంలోని సంగమేశ్వర స్వామి దేవస్థాన భూములను వైసీపీ నేతలు కబ్జా చేసి వారిపేరు మీదకు మార్చుకున్నారని.. రెవెన్యూ, దేవాదాయ అధికారులు వైసీపీ నేతలకు పూర్తిగా సహకరించి దేవస్థానానికి రావాల్సిన ఆదాయాన్ని గండికొట్టారని, అలాగే దేవస్థానం భూములను పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో తీసుకుని అక్షరాలా రూ. 80 లక్షలకు ప్రైవేట్ వ్యక్తికి కట్టబెట్టారని, దీనిపై విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని తెనాలికి చెందిన వై. కామేశ్వరరావు గ్రీవెన్స్‌లో నేతలను కలిసి ఫిర్యాదు చేశారు.



బీజేపీ కండ్రిక గ్రామస్తులు బలరామిరెడ్డి, నరసింహరెడ్డి, డి. వెంకటరెడ్డిలు తమ భూమి ఆక్రమిస్తే, బిట్రగుంట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా నేటికీ పట్టించుకోలేదని.. రెవెన్యూ అధికారులు, పోలీసుల సాయంతో కబ్జాదారులు ఆక్రమించుకున్న తమ భూమిని విడిపించి న్యాయం చేయాలని నెల్లూరు జిల్లాకు చెందిన కామేపల్లి కోటయ్య విజ్ఞప్తి చేశాడు.

తన భూములను కబ్జా చేయడమే కాకుండా తనను తన కుటుంబాన్ని చంపేస్తామని రామకృష్ణ, గుర్రం సుబ్బరాయుడులు బెదిరిస్తున్నారని, వారి నుండి తమకు ప్రాణహాని ఉందని, తమకు ప్రాణరక్షణ కల్పించి కబ్జాకు గురైన భూములను విడిపించాలని కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన నవీజ్ అహ్మద్ గ్రీవెన్స్ లో నేతలను కలిసి విజ్ఞప్తి చేశాడు.



తమకు పూర్వీకుల నుండి స్థిరాస్తిగా వచ్చిన భూమిని అధికారులు లంచాలు తీసుకుని అక్రమణదారుల పేరుమీద పాస్ పుస్తకాలు ఇచ్చారని.. వాటిని రద్దు చేసి వాస్తవాలను గుర్తించి భూమికి హక్కుదారులమైన తమకు హక్కులను కల్పించాలని గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం అమినాబాద్‌కు చెందిన నభీసాహెబ్ కోరారు.

తాము ప్రకాశం జిల్లా సీఎస్ పురం మండలం నుండి నెల్లూరు జిల్లా పొంగూరుకు బతుకుదెరువు కోసం అని వెళితే తమకు వారసత్వంగా వచ్చిన భూమిని కబ్జా చేశారని.. తమ వద్ద భూమికి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నాయని, కబ్జాదారుల నుండి భూమిని విడిపించి న్యాయం చేయాలని సొంపల్లి బుజ్జినారాయణ విజ్ఞప్తి చేశాడు.



టీడీపీ గెలుపులో భాగస్వామ్యం వహించిన రజకుల అభివృద్ధికి జీవో నెంబర్ 25 ప్రకారం రజక సంఘ కమిటీలు ఏర్పాటు చేసి తమ సంక్షేమానికి తోడ్పడాలని ఏపీ రజక ఎస్సీ సాధన సమితి అధ్యక్షుడు నందవరం శ్రీనివాసులు గ్రీవెన్స్ లో నేతలను కలిసి విజ్ఞప్తి చేశారు.

# వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

- ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ హెచ్చరిక
- వన్యప్రాణుల సంరక్షణకు ట్రోల్ ఫ్రీ నెంబర్ 18004255909 ఏర్పాటు
- అటవీ శాఖ యాంటీ పోచింగ్ సెల్ రూపొందించిన పోస్టర్ విడుదల




అమరావతి (చైతన్యరథం): వన్యప్రాణులను వేటాడటం, చంపడం, అక్రమ రవాణా చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన శిక్షలు ఉంటాయని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. ఆడవులను సంరక్షించడం, వన్యప్రాణులను కాపాడటం మనందరి బాధ్యత. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్లు మనది వసుధైక కుటుంబం. భూమ్మీద మనతో పాటు సహజీవనం చేస్తున్న జంతువులు, చెట్లు చేమలు, పశు పక్షాదుల పట్ల కరుణ చూపాలని, వాటికి మనలాగే బతికే హక్కు ఉందన్నారు. సోమవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో వన్యప్రాణాల సంరక్షణ కోసం అటవీ శాఖలోని యాంటీ పోచింగ్ సెల్ రూపొందించిన పోస్టర్‌ను పవన్ కళ్యాణ్ విడుదల చేశారు. వన్య ప్రాణుల వేట, అక్రమ రవాణా సమాచారం ఉంటే యాంటీ పోచింగ్ సెల్ కు తెలిపేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ...వన్య ప్రాణుల సంరక్షణ చట్టం- 1972 ప్రకారం వన్య ప్రాణులను వేటాడటం, చంపడం, అక్రమ రవాణా చేయడం నిషేధం అన్నారు. ఎవరైనా వన్యప్రాణులను వేటాడటం, అటవీ సంపదన నాశనం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ఇది మంచి ప్రభుత్వం, బాధ్యతగల ప్రభుత్వం**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మంచి ప్రభుత్వంతోపాటు బాధ్యత గల ప్రభుత్వం అన్నారు. ముఖ్యంగా అటవీశాఖ అధికారులు విధులకు కట్టుబడి ఉన్నారు. చిత్తూరు జిల్లా కౌండిన్య అభయారణ్యంలో ఇటీవల చిరుత పులిని చంపిన నిందితులను మూడు రోజుల్లో పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. అలాగే పల్నాడు జిల్లాలో అరుదైన జంతువును చంపిన నిందితులను రోజుల వ్యవధిలో అదుపులోకి తీసుకున్నారు. మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎవరైనా వన్యప్రాణులను వేటాడినా, చంపినా, అక్రమ రవాణాకు పాల్పడినా అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకురండి. 18004255909 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించండి. అలాగే అటవీ సంపదను నాశనం చేసినా, అక్రమ మైనింగ్‌కు పాల్పడినా అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, పీసీసీఎఫ్ చిరంజీవ్ చౌదరి, అటవీ శాఖ ఉన్నతాధికారులు ఎ.కె. నాయక్, శరవణన్, రాహుల్ పాండే, శాంతిప్రియ పాండే, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సమస్య వస్తే నాయకుడు స్పందించాలి

- రానున్న ఐదేళ్లలో నెల్లూరులో డ్రైన్లన్నీ పూర్తి చేస్తాం
- నగరంలోని పార్కులను సుందరంగా తీర్చిదిద్దుతాం
- రాష్ట్ర ఖజానా ఖాళీ, ఒక్కొక్కటిగా పనులన్నీ పూర్తి చేస్తాం
- ప్రజలకు ఉచిత ఇసుక అందించేందుకు కట్టుబడి ఉన్నాం
- రీచ్‌ల్లో యంత్రాలతో తవ్వితే కఠిన చర్యలు
- మంత్రి నారాయణ స్పష్టీకరణ




నెల్లూరు (చైతన్యరథం): ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే నాయకుడు స్పందించాలని, అప్పుడే ప్రజ సమస్యలు తీరుతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో నగర అభివృద్ధిపై సోమవారం మంత్రి నారాయణ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, కమిషనర్ సూర్యతేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరాభివృద్ధిపై అధికారులకు మంత్రి నారాయణ దిశా నిర్దేశం చేశారు. ఒక్కొక్కటిగా పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు.

అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు దెబ్బతిని గోతులు ఏర్పడ్డాయన్నారు. ఇప్పటికే వాటన్నింటికి మరమ్మతులు చేయాలని అధికారుల్ని ఆదేశించామన్నారు. రెండు రోజుల్లో టెండర్లు పిలిచి మరమ్మతు పనులు చేపడతామన్నారు. నగరంలో డ్రైన్ల పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. నగరంలో కాలువలకి రూ. 28 కోట్లతో కాంక్రీట్ గోడలు నిర్మించి, పైన కవర్ వేయాలని ఇప్పటికే అధికారులకి సూచించామన్నారు. మరో నాలుగైదు రోజుల్లో ఈ పనులకు కూడా టెండర్లు పిలిచి పనులను మొదలు పెట్టాలని అధికారులకి చెప్పామన్నారు. రాష్ట్ర ఖజానా ఖాళీ అని, ఒక్కొక్క పనిని పూర్తి చేస్తామని, దీనిని ప్రజలందరూ అర్థం చేసుకోవాలన్నారు. నగరంలో 2019 నుంచి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి ప్లాంట్ ప్రాజెక్టులు ఆగిపోయాయని గుర్తు చేశారు. అప్పుడు ఈ ప్రాజెక్టుల కోసం హడ్కో నుంచి రూ. 1100 కోట్ల రుణం మంజూరు చేయించామన్నారు.

సంగం బ్యారేజీలో రెండు పంపులు ఆడిస్తే 120 ఎంఎల్‌డీ నీరు వస్తుందన్నారు. నిర్వహణకి డబ్బులు ఇవ్వకపోవడంతో ఆ పంపులు కూడా చెడిపోయాయన్నారు. ఇప్పుడు నేను మళ్లీ అధికారులతో మాట్లాడి రెండు పంపులు బాగు చేయించానన్నారు. గతంలో పంపులు చెడిపోయినా అధికారులు కానీ...నాయకులు కానీ పట్టించుకోకపోవడం దారుణమని...ఇది పరిపాలన కాదని గత వైసీపీ ప్రభుత్వంపై నారాయణ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సమస్య వచ్చినప్పుడు నాయకుడు వెంటనే స్పందించాలన్నారు.

***సెంట్రల్ డివైడర్లలో ఫ్లెక్సీలు వద్దు***

నెల్లూరులో 9 నెలలు ఎండలు ఉంటాయన్నారు. ఆ ఉద్దేశంతోనే 2019 సంవత్సరంలో సిటీ పరిధిలో మొత్తం ఆరు ఏసీ బస్ షెల్టర్లను ఏర్పాటు చేసి పూర్తి చేశామన్నారు. వాటిని ప్రారంభించే సమయంలో ఎన్నికలు రావటంతో అవి ఆగిపోయాయన్నారు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటన్నింటిని మూసేసి...ఎందుకు పనికి రాకుండా చేసిందని విమర్శించారు. మరో 15 రోజుల్లో ఏసీ బస్ షెల్టర్లకు మరమ్మత్తులు చేసి తిరిగి ప్రారంభిస్తామన్నారు. 2014 నుంచి 2019 వరకు సెంట్రల్ డివైడర్లలో ఎంతో అందంగా పూలమొక్కలు ఉండేవని... ఆ తరువాత అవన్నీ కనిపించకుండా పోయాయన్నారు. మరో ఆరు నెలల్లో దీనిని కూడా సరి చేస్తామని చెప్పారు. సెంట్రల్ డివైడర్లలో ఫ్లెక్సీలు పెట్టడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయన్నారు. వెంటనే వాటన్నింటిని తీసి వేయాలని కమిషనర్‌ను ఆదేశించామన్నారు. నగరంలోని పార్కులన్నింటిని అభివృద్ధి చేయాలన్నారు. అదే విధంగా స్వర్ణాల చెరువు దగ్గర మరో పార్కును ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**నెల్లూరు సిటీలో మరో నాలుగు రీచ్‌లు**

రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని తీసుకువచ్చారని.. ప్రజలందరూ ఇసుకని ఉచితంగా తీసుకెళ్లవచ్చని మంత్రి నారాయణ తెలిపారు. నెల్లూరు సిటీ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ, బోడిగాడి తోట, గాంధీ గిరిజన కాలనీ, దీనదయాళ్ నగర్, పొర్లుకట్ట, పొట్టేపాళెం ఇసుక రీచులను అధికారులు, టీడీపీ నాయకులతో కలిసి మంత్రి నారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇసుక రీచ్‌ల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకి ఇసుకను అందించాలని మంత్రి అధికారుల్ని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే...రియల్ ఎస్టేట్, నిర్మాణాలు పుంజుకోవాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య ఉద్దేశమన్నారు. అందుకనే ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చారన్నారు. నెల్లూరు సిటీ పరిధిలో మైన్స్, రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు నాలుగు ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల ట్రాక్టర్ ఇసుక ధర ఒక్క సారిగా రూ. 2వేల నుంచి 1500కు తగ్గిందన్నారు. మరో 4 రీచ్‌లను ఓపెన్ చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించామన్నారు. రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటి పర్యవేక్షణ బాధ్యతలు కలెక్టర్, ఎస్పీ, కార్పొరేషన్ కార్యాలయాలకు ఇవ్వాలని ఆదేశించామన్నారు. రీచ్‌ల్లో యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరపరాదని, లేదంటే యంత్రాలను పోలీసులు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కమిషనర్ సూర్యతేజ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌తోపాటు నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

**బాధితులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్**



ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని మంత్రి నారాయణ తెలియజేశారు. నెల్లూరులోని గోమతినగర్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి నారాయణ సోమవారం డివిజన్ టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానికంగా డివిజన్లలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ఆయా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని సూచించారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన నిధులను బాధిత కుటుంబాల వారికి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ అందుకున్న వారిలో సిటీ నియోజకవర్గానికి చెందిన కొండూరు శివప్రసాద్ రూ. 2,39,321, కాసిరెడ్డి చిన్నపరెడ్డి రూ. 1,08,600, కందుకూరు శ్రీనివాసచార్యులు రూ. 1,18,881, యల్లాల పెంచలయ్య రూ. 76,304, నాయుడు సుజన రూ. 75,000 వంతున మొత్తం రూ. 6,18,106 నిధులను అందుకున్నారు. బాధిత కుటుంబాల వారంతా మంత్రి నారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# తప్పులన్నీ మీరు చేసి కూటమి ప్రభుత్వంపై నిందలా?

- విద్యుత్ చార్జీలు పెంచాలని ఈఆర్సీని కోరింది జగన్ రెడ్డే?
- ఐదేళ్ల పాలనలో 9సార్లు కరెంటు చార్జీలు పెంచారు
- ప్రజలపై మోయలేని భారం మోపిన జగన్ రెడ్డి
- విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మండిపాటు



అమరావతి (చైతన్యరథం): తన ఐదేళ్ల పాలనలో 9 సార్లు కరెంటు చార్జీలు పెంచి రాష్ట్ర ప్రజలపై, ముఖ్యంగా పేదలపై మోయలేని భారం మోపిన జగన్ రెడ్డి నేడు విద్యుత్ చార్జీల పెంపుపై మాట్లాడటం సిగ్గుచేటని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. నాడు చంద్రబాబు నాయుడు మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని అప్పగిస్తే వ్యక్తిగత స్వార్థంతో నాశనం చేసింది మీరు కాదా జగన్ అని ప్రశ్నించారు. నీ అసమర్థ పాలన, అస్మదీయులకు దోచిపెట్టింది వాస్తవం కాదా? విద్యుత్ హెచ్చుతగ్గులతో ఏపీ జెన్కోని నాశనం చేసింది నువ్వు కాదా? పీపీఏలను రద్దు చేయడం, ఉత్పత్తిదారులను భయపెట్టడంతో కేంద్రం, విదేశీ బ్యాంకుల వద్ద రాష్ట్రం పరువు తీసింది నువ్వు కాదా? 2022-23, 23-24 సంవత్సరాలకు ఇంధన సర్దుబాటు చార్జీల భారాన్ని ప్రజలపై మోపాలని జగన్ రెడ్డి హయాంలోనే డిస్కంలకు అనుమతి ఇచ్చారు. డిస్కంలు విద్యుత్ చార్జీల పెంపుకు ఈఆర్సీ అనుమతి కోరింది కూడా జగన్ రెడ్డి హయాంలోనే. 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల రక్తం తాగిన జగన్ మోహన్ రెడ్డి నేడు చంద్రబాబు పాలనను విమర్శించటం హాస్యాస్పదం. జగన్ చేసిన తప్పిదాలతోనే అనవసరంగా హిందూజా పవర్‌కు రూ.1200 కోట్లు చెల్లించాల్సి వచ్చింది? జగన్ హయాంలో ప్రతీ వ్యవస్థ నాశనమయింది నిజం కాదా? పోలవరం పూర్తి చేస్తాను, మూడు రాజధానులు నిర్మిస్తానని చెప్పి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసింది నువ్వు కాదా? తప్పులన్నీ వైసీపీ ప్రభుత్వంలో చేసి.. నేడు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం ఏమిటని మంత్రి గొట్టిపాటి రవికుమార్ నిలదీశారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసు

# ఏ-1 చైతన్యకు రిమాండ్ పొడిగింపు



గుంటూరు (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి ఘటనలో ఏ1గా ఉన్న పానుగంటి చైతన్యకు మరో 14 రోజుల పాటు రిమాండ్ పొడిగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. మూడు రోజుల సీఐడీ కస్టడీ ముగియడంతో అధికారులు సోమవారం గుంటూరులోని 6వ అదనపు న్యాయస్థానం ఎదుట నిందితుడిని హాజరుపరిచారు. మూడు రోజుల కస్టడీలో అధికారుల ప్రశ్నలకు చైతన్య స్పందించలేదని, అన్నింటికీ తెలియదు, గుర్తులేదు, మర్చిపోయాననే సమాధానాలిస్తూ.. విచారణకు సహకరించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో న్యాయస్థానం చైతన్యకు మరో రెండు వారాలు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో పోలీసులు అతడిని కోర్టు నుంచి విజయవాడ జైలుకు తరలించారు.

# వైసీపీ ప్రభుత్వ రహస్య జీవోలన్నీ వెలుగులోకి

- అన్నిటినీ జీవోఐఆర్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి
- సంబంధిత అధికారులకు కూటమి ప్రభుత్వ ఆదేశం

అమరావతి (చైతన్యరథం): వైసీపీ హయాంలోని రహస్య జీఓలపై తాజాగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రహస్యంగా ఉంచిన జీవోలను జీవోఐఆర్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. 2021 ఆగస్టు 15 నుంచి 2024 ఆగస్టు 28 వరకూ గోప్యంగా ఉంచిన జీవోలన్నింటినీ ఆ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ఈ మేరకు సాధారణ పరిపాల శాఖ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. రహస్యంగా ఉంచిన అన్ని జీవోలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం జీవోఐఆర్ వెబ్‌సైట్‌ను పునరుద్ధరించి పాత జీవోలన్నింటినీ అందులో అప్లోడ్ చేయాలని ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖ అధికారులకు సూచించారు.

వెబ్‌సైట్ ప్రారంభమైన 2008 నుంచి ఇప్పటి వరకూ అన్ని ప్రభుత్వ ఉత్తర్వులూ జీవోఐఆర్ వెబ్ పోర్టల్లో అందుబాటులో ఉన్నాయని సాధారణ పరిపాలన శాఖ పేర్కొంది. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో 2021 ఆగస్టు 15 నుంచి 2024 ఆగస్టు 28 వరకు ఉన్న జీవోలు మాత్రం అందుబాటులో లేకుండా పోయాయని తెలిపింది.

పారదర్శకత, సమాచారం నిమిత్తం ప్రభుత్వం విడుదల చేసే అధికారిక ఉత్తర్వులు పౌరులకు అందుబాటులో ఉండాల్సిందేనని సాధారణ పరిపాలశాఖ పేర్కొంది. వాటన్నింటిని అప్‌లోడ్ చేసేలా ఆదేశాలు జారీ చేసినట్లు సురేష్ కుమార్ వెల్లడించారు. మూడేళ్ల కాలానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజలకు అందుబాటులో లేకపోతే సమాచార లోపం ఏర్పడుతుందని, అధికారిక నిర్ణయాలు జీవోల రూపంలో ప్రజలకు స్పష్టత ఇస్తాయన్నారు.

# కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరించాల్సిందే



- అదానీలకు దండం పెట్టి అడుగుతున్నాం
- అవసరమైతే కాళ్లు పట్టుకుంటాం...లేదంటే పోరాడతాం
- కృష్ణపట్నం పోర్టు వద్ద నిరసనలో మాజీమంత్రి, ఎమ్మెల్యే సోమిరెడ్డి ఉద్ఘాటన
- అఖిలపక్ష నాయకులతో కలిసి పోర్టు సీఈఓ జగదీష్ పటేల్‌తో భేటీ



నెల్లూరు (చైతన్యరథం): కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్‌ను పునరుద్ధరించాల్సిందేనని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జగన్ హయాంలో ఈ టెర్మినల్ మూతపడటంతో 10 వేల మంది ఉపాధి కోల్పోయారన్నారు. ఈ విషయంపై సోమవారం అఖిలపక్ష నేతలతో కలిసి పోర్టు సీఈవోను సోమిరెడ్డి నిలదీశారు. టెర్మినల్‌ను పునరుద్ధరించాలని కోరారు. తొలుత పోర్టులోకి వెళ్లకుండా సోమిరెడ్డిని సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. అనంతరం సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ...కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణకు సంబంధించి కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్‌తో చర్చలు జరిపామన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలోనే ఉనికిలో ఉన్న కృష్ణపట్నం పోర్టును ఈ రోజు అదానీ చేతుల్లోని యాజమాన్యం మూసివేసే పరిస్థితి తేవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించాం. ఎగుమతులు, దిగుమతులును కాటుపల్లి, ఎన్నూరులకు మార్చి కాలుష్యం వెదజల్లే బొగ్గు, బూడిదను నెల్లూరు ప్రజలపై రుద్దుతారా అని నిలదీశాం. కంటైనర్ టెర్మినల్ ఇక్కడి నుంచి తరలిపోయిన కారణంగా అంతిమంగా రైతు బిడ్డలు నష్టపోతున్నారు. కృష్ణపట్నం పోర్టు కోసం 6 వేల ఎకరాలు, కృష్ణపట్నం ఎస్ఈజెడ్ కోసం 8 వేల ఎకరాలు, రిలయన్స్ ప్రాజెక్ట్ కోసం 2600 ఎకరాలు, కిసాన్ సెజ్ కోసం 2300 ఎకరాలను మా రైతులు త్యాగం చేశారు. సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత నెల 6న క్రిస్ సిటీకి శంకుస్థాపన చేయాల్సివుంది. కానీ వర్షాల కారణంగా వాయిదాపడింది. 2600 ఎకరాల్లో ఏర్పాటు కాబోతున్న క్రిస్ సిటీ (కృష్ణపట్నం ఇండస్ట్రియల్ నోడ్) కూడా పోర్టు, కంటైనర్ టెర్మినల్ ఆధారంగానే ఈ ప్రాంతానికి మంజూరయ్యాయి. క్రిస్ సిటీ శంకుస్థాపను వస్తున్న ప్రధానమంత్రికి కొత్త పరిశ్రమలతో స్వాగతం పలకాల్సిందిపోయి కంటైనర్ టెర్మినల్ మూసేశామని చెబుతారా అని పోర్టు యజమాని అదానీని సోమిరెడ్డి ప్రశ్నించారు.

### రోడ్డునపడ్డ 10 వేల మంది

కంటైనర్ టెర్మినల్ ఇక్కడి నుంచి తరలిపోవడంతో వృత్తి నిపుణులు, పట్టభద్రుల నుంచి లారీ డ్రైవర్ల వరకు 10 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు. తాతముత్తాతలు ఇచ్చిన భూములు, గ్రామాలను ఈ ప్రాంత రైతులు కృష్ణపట్నం పోర్టు ఏర్పాటు కోసం త్యాగం చేస్తే మీరు కంటైనర్ టెర్మినల్ మూసేసి వారి పొట్టకొడతారా. ఈ ప్రాంత ప్రజలు, రైతులు, రైతుబిడ్డల ప్రయోజనాల కోసం కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరించమని అదానీ కాళ్లు పట్టుకునేందుకైనా సిద్ధం ..లేదంటే పోరాటానికైనా వెనుకాడం. మాకు పోరాటాలు కొత్త కాదు. 20 రోజుల సమయం ఇస్తే అవసరమైన చర్యలు తీసుకుంటామని సీఈఓ జగదీష్ పటేల్ హామీ ఇచ్చారు. నెల రోజులు కూడా ఎదురుచూస్తాం...ఆ తర్వాత పరిస్థితు లకు అనుగుణంగా అప్పుడు కార్యాచరణ చేపడతామని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

### ఐక్యంగా పోరాడతాం

అంతే కానీ గత ప్రభుత్వంలో ఉన్న ఒక వ్యక్తిలాగా కల్లబొల్లి మాటలు చెబుతూ కంటైనర్ టెర్మినల్ ఇక్కడే ఉందని బుకాయించం. వాళ్లు ధనం కోసం బతికితే...మేమంతా జనం కోసం బతుకుతాం. కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్‌ను పునరుద్ధరించడమే మా అందరి లక్ష్యం. ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ ప్రకారం కృష్ణపట్నం పోర్టు మొదటి ఫేజ్‌లో 4, సెకండ్ ఫేజ్‌లో 3 బెర్తులను కంటైనర్ టెర్మినల్ కే వాడాలి. మిగిలినవి బల్క్ కార్గోకి వినియోగించాలి. కంటైనర్ టెర్మినల్ ను మూసేసి ఆ బెర్తులను కూడా బల్క్ కార్గోకు వినియోగించుకోవడం సరికాదు. బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ సిద్ధాంతాలు వేరైనా, రాజకీయంగా విభేదాలున్నా వేలాది ఎకరాలు త్యాగం చేసిన రైతుబిడ్డల ప్రయోజనాలను కాపాడటానికి అందరం ఒకే వేదికపైకి వచ్చాం. ఉద్యోగాలు కోల్పోయిన యువతకు తిరిగి ఉపాధి కల్పించడం కోసం అందరం ఐక్యంగా పోరాడుతున్నామని సోమిరెడ్డి ఉద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నేత కర్నాటి ఆంజనేయరెడ్డి, రవీంద్రరెడ్డి, సంపత్ కుమార్, సర్వేపల్లి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు, సీఐటీయూ నేత మోహన్ రావు, సీపీఐ నాయకుడు శంకర్ కిషోర్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# పరాకాష్టకు జగన్ రెడ్డి అవినీతి, ధనదాహం, అధికార పిచ్చి

- అధికారం కోల్పోయి మతి భ్రమించిన మాటలు
- అబద్ధాలతో ప్రజలను నమ్మించాలని సీఎం చంద్రబాబుపై ఆరోపణలు
- వైఎస్ హత్యతో ముడిపెట్టి చంద్రబాబుపై నిరాధార నిందలు
- అధికారంలో ఉన్న ఐదేళ్లు గాడిదలు కాశారా?
- తల్లికి, చెల్లికి సమాధానం చెప్పలేక డైవర్షన్ పాలిటిక్స్
- తండ్రి, తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్షల కోట్లు దోచిన జగన్
- ఆస్తికోసం కన్నతల్లిని కూడా మోసం చేసిన నీచుడు జగన్
- ధ్వజమెత్తిన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి



అమరావతి (చైతన్యరథం): జగన్ రెడ్డికి అవినీతి, ధనదాహం, అధికార పిచ్చి పరాకాష్టకు చేరిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసత్యాలతో ప్రజలను నమ్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ నిరాధార ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు. అధికారం కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆక్రందనలు చూస్తే రాష్ట్ర ప్రజలు భయపడుతున్నారన్నారు. ఐదేళ్లపాటు రాష్ట్ర ప్రజల స్వేచ్ఛను తొక్కిపెట్టి, ప్రజాస్వామ్య వ్యతిరేక పరిపాలనతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, రాష్ట్రాన్ని అప్పులతో సర్వనాశనం చేసి, మళ్ళీ నేడు అధికారం ఎప్పుడెప్పుడు వస్తుందా అని పాకులాడుతున్నాడని దుయ్యబట్టారు. మళ్ళీ జగన్ రెడ్డికి అధికారం ఇస్తే మనల్ని బతకనిస్తాడా అని ప్రజలు భీతిల్లుతున్నారని శ్రీనివాసులురెడ్డి విమర్శించారు.

**20 ఏళ్లలో రూ.8 లక్షల కోట్లు ఎలా వచ్చాయి జగన్ రెడ్డీ?**

2004లో జగన్ ఐటీ డిక్లరేషన్ లో చూపించింది కేవలం రూ.9 లక్షలే. నేడు జగన్ వాస్తవ ఆస్తుల విలువ రూ.8 లక్షల కోట్లు. ఇవన్నీ ఎలా వచ్చాయో జగన్ సమాధానం చెప్పాలి. 2024 ఎన్నికల అఫిడవిట్‌లో జగన్మోహన్ రెడ్డి కుటుంబ ఆస్తుల విలువ దాదాపు రూ.800 కోట్లు చూపించారు. అతి తక్కువ కాలంలో ఇంత సంపాదించారంటే ఎంత అవినీతి చేసి ఉంటారో ప్రజలు ఆలోచించాలి. ఇంత తక్కువ సమయంలో ఇంత ఎత్తుకి ఎదగడం అంబానీ, టాటా లాంటి వారికి కూడా సాధ్యపడలేదు. కారణం వాళ్ళది నీతివంతమైన సంపాదన, జగన్మోహన్ రెడ్డిది అవినీతి సంపాదన. ఇంతపెద్ద ఎత్తున అవినీతికి పాల్పడటమే కాకుండా, రాష్ట్రాన్ని మరోసారి దోచుకోవడానికి 2027లో జమిలి ఎన్నికలు వస్తాయి .. ప్రజలు సిద్ధంగా ఉండాలని జగన్మోహన్ రెడ్డి మతి భ్రమించి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడు. మరోసారి ప్రజలను వంచన చేయడానికి, రాష్ట్రాన్ని నాశనం చేయడానికి జగన్ రెడ్డి పన్నాగాలు పన్నుతున్నాడని శ్రీనివాసులు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశాడు.

**కన్నతల్లి అంటేనే లెక్కలేని జగన్‌కి ప్రజలు ఓ లెక్కా?**

ప్రజాస్వామ్యంలో బతకడానికి జగన్మోహన్ రెడ్డికి అర్హత ఉందా అని ఆలోచించుకోవాలి. ఇంత అవినీతి చేసి, తల్లి, చెల్లిని మోసం చేసిన వ్యక్తి మళ్ళీ ఏ ముఖం పెట్టుకుని ప్రజల్లోకి వస్తాడు? నవమోసాలు మోసిన కన్నతల్లే జగన్మోహన్ రెడ్డికి లెక్కలేనప్పుడు రాష్ట్ర ప్రజలు ఒక లెక్కా? ప్రజలు ఈ విషయాలను కూడా ఆలోచించాలి. నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రజలను, ఆస్తి కోసం కన్నతల్లిని కూడా మోసం చేశాడంటే జగన్మోహన్ రెడ్డి ఆలోచనలు ఎంత క్రూరంగా ఉంటాయో అర్థం చేసుకోవచ్చునని శ్రీనివాసులు రెడ్డి అన్నారు.

**సమాజానికి డ్రగ్స్, గంజాయికంటే జగన్ మరింత ప్రమాదం**

అవినీతిపరులందరికీ జగన్ రెడ్డి ఆదర్శం. గంజాయి, డ్రగ్స్ కంటే జగన్మోహన్ రెడ్డి అవినీతి, దోపిడీ రాష్ట్రానికి చాలా ప్రమాదకరం. తల్లిని, చెల్లిని మోసం చేసి రాష్ట్రంలో పెద్ద అవినీతిపరుడిగా, నీచుడుగా జగన్ మిగిలిపోయాడు. నేడు ఇలాంటి వాళ్ళని చూసి దేశం మొత్తం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి వచ్చింది. వైఎస్ రాజశేఖరరెడ్డి హత్య వెనుక చంద్రబాబు హస్తం ఉందని చెప్పే విజయసాయిరెడ్డి, జగన్ రెడ్డి...అధికారంలో ఉన్న గత ఐదేళ్లు గాడిదల్ని కాశారా? తల్లి, చెల్లికి సమాధానం చెప్పలేక చంద్రబాబు పేరు తీసుకువస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. చంద్రబాబు తన ఆస్తులను కుటుంబ సభ్యులకు ఇచ్చారు. కావాలంటే డాక్యుమెంట్లు చూసుకోవచ్చునని శ్రీనివాసులురెడ్డి స్పష్టం చేశారు.

**చంద్రబాబుది అభివృద్ధి ముద్ర, జగన్ రెడ్డి బ్రాండ్ అవినీతి**

చంద్రబాబు జగన్ రెడ్డిలా అవినీతి చేసివుంటే ఈ రాష్ట్రం ఇలా ఉండేది కాదు. ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్న ఒక బ్రాండ్ చంద్రబాబు. షర్మిలా రెడ్డికి సమాధానం చెప్పలేక విజయసాయి రెడ్డి నీచంగా రాజశేఖర్ రెడ్డి మృతిలో చంద్రబాబును ఇరికించి మాట్లాడుతున్నాడు. తొందర్లోనే విజయసాయి రెడ్డి అప్రూవర్‌గా మారి జగన్మోహన్ రెడ్డిని జైలుకి పంపుతాడు. 20 ఏళ్లలో తండ్రి అధికారం, తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని క్విడ్ ప్రో కో, ఇసుక, మద్యం, భూ మాఫియా ద్వారా అత్యంత ధనిక సీఎంగా జగన్ రికార్డుల్లోకి ఎక్కాడు. మాఫియా ప్రపంచానికి జగన్ రెడ్డి స్ఫూర్తిగా నిలుస్తాడు. జగన్మోహన్ రెడ్డి లాంటి అవినీతిపరులకు చంద్రబాబు కంటి మీద కునుకు లేకుండా చేస్తారు. జగన్ రెడ్డిని ప్రజలు తరిమికొట్టే రోజు దగ్గర్లోనే ఉంది. తల్లికి చెల్లికి చేసిన ద్రోహానికి ప్రజలకు జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి. తల్లి మీద కేసులు పెట్టే చరిత్ర జగన్మోహన్ రెడ్డి ఇంట్లో తప్ప ఏ ఇంట్లో ఉండదు. ధనదాహంతో జగన్ చేసే దుర్మార్గాలన్నీ ఏదో

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- సీడాప్ ఆధ్వర్యంలో ఇకపై ఏటా లక్ష ఉద్యోగాలు
- సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ
- యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికలు
- సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి వెల్లడి



అమరావతి (చైతన్యరథం): పారిశ్రామిక వర్గాలతో స్నేహపూర్వక వైఖరి కొనసాగిస్తూ రాష్ట్ర ఆర్థిక పురోగతిని వేగవంతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) ఛైర్మన్ గుణపాటి దీపక్ రెడ్డి తెలిపారు. సోమవారం విజయవాడ సీడాప్ కార్యాలయంలో సృజనాత్మకత, భవిష్యత్తు నైపుణ్యాలపై నిర్వహించిన వర్క్ షాపులో సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఇప్పటికే 6 కొత్త పారిశ్రామిక విధానాలను ప్రకటించారని.. అవన్నీ పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడేలా, పెట్టుబడిదారులను ఆకర్షించే విధంగా ఉన్నాయన్నారు. సీడాప్ నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ, ఉపాధి కార్యక్రమాలు అటు ప్రధానమంత్రి మోదీ విజన్ అయిన వికసిత్ భారత్ -2047కు..మన సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర - 2047 విజన్‌కు దగ్గరగా ఉన్నాయన్నారు. వీరి దార్శనికతతో రూపొందించిన విధానాలు మన తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా అపారమైన అవకాశాలు పొందడానికి అనుగుణంగా ఉన్నాయని తెలిపారు.

**రాష్ట్ర వ్యాప్తంగా నైపుణ్య గణన**

నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆంధ్రప్రదేశ్‌ను అత్యుత్తమ నైపుణ్యాలు కలిగిన యువతకు గమ్యస్థానంగా మార్చాలన్న కృతనిశ్చయంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్‌సెన్సస్ పేరుతో నైపుణ్య గణన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఇది మన ప్రజల నైపుణ్యాలను గుర్తించి వాటిని మ్యాపింగ్ చేయడానికి ఉద్దేశించిన కార్యక్రమని, దేశానికి కూడా మార్గదర్శకం కానుందన్నారు. మరోవైపు సీడాప్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 1.36 లక్షల మంది యువతకు శిక్షణ ఇచ్చామని, వీరిలో 1.04 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. సీఎం చంద్రబాబు లక్ష్యమైన వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు అనుగుణంగా.. ఇక నుంచి ఏడాదికి లక్ష ఉద్యోగాలు కల్పించడంతోపాటు ఉద్యోగాలు ఇచ్చే ఎంట్రప్రెన్యూర్లను కూడా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని దీపక్ రెడ్డి తెలిపారు.

**నైపుణ్య శిక్షణకు కేంద్రంగా రాష్ట్రం**

సీడాప్ సంస్థ ప్రస్తుతం డీడీయూజీకేవై కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో మరో 12 శిక్షణా కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్య శిక్షణకి కేంద్రంగా మారబోతోందన్నారు. అనుకున్న లక్ష్యాల సాధనకు సెక్టార్ స్కిల్ కౌన్సిళ్లు, పరిశ్రమల భాగస్వాములతో, శిక్షణ భాగస్వాములతో సంప్రదింపులు జరిపి ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని భావిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) లను ఏర్పాటు చేయాలని పలు సెక్టార్ స్కిల్ కౌన్సిళ్లను (ఎస్ఎస్సీ)లను కూడా ఆహ్వానించామని.. స్థానిక పరిశ్రమలు, కమ్యూనిటీలకు మద్దతు ఇచ్చేందుకు కొత్త క్లస్టర్ నమూనాల అభివృద్ధిని ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు. తద్వారా గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను తగ్గించడానికి వీలవుతుందన్నారు.

**దేశానికి నైపుణ్య రాజధానిగా రాష్ట్రం**

సంస్థ ద్వారా శిక్షణ పొందిన వారికి అంతర్జాతీయస్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంపైనా చురుగ్గా పనిచేస్తున్నామన్నారు. నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఆచరణాత్మకంగా, సమర్థవంతంగా అమలు చేయడంలో ఏమైనా అవాంతరాలు ఎదురైతే వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 'భారతదేశానికే నైపుణ్య రాజధాని'గా మార్చే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇందుకోసం ఇప్పటికే ఏపీఐఐసీ, ఎంఎస్ఎంఈ, ఏపీటీడీసీ, లిడ్ క్యాప్, మారిటైమ్ బోర్డు వంటి ఇతర కార్పొరేషన్ల ఛైర్మన్లతో కూడా సమావేశమై అందరి లక్ష్యమైన స్కిల్ ఏపీ దిశగా సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించుకున్నామని సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి తెలిపారు.

ఈ వర్క్ షాపులో సీడాప్ సీఈఓ, ఎన్‌కేవీ శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. శ్యామ్, 22 సంస్థలు, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేత విద్యాసాగర్‌కు హై కోర్టులో చుక్కెదురు

- రిమాండ్ ఉత్తర్వులు కొట్టేయాలనే పిటిషన్ తిరస్కరణ
- సినీనటి జెత్వానీ కేసు




అమరావతి (చైతన్యరథం): సినీనటి కాదంబరి జెత్వానీ కేసులో వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. నటి జెత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదైన కేసులో విజయవాడ కోర్టు ఇచ్చిన రిమాండ్ ఉత్తర్వులను రద్దు చేయాలంటూ హైకోర్టులో విద్యాసాగర్ సవాల్ చేశారు. విద్యాసాగర్ పిటిషన్‌ను కొట్టేస్తున్నట్లు సోమవారం హై కోర్టు తీర్పు ఇచ్చింది. కుక్కల విద్యాసాగర్ అరెస్టు విషయంలో జోక్యానికి నిరాకరించింది.

కాగా.. తనకు విధించిన రిమాండ్ ఉత్తర్వులను సవాలు చేస్తూ వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ దాఖలు చేసిన వ్యాజ్యంపై గతవారం హైకోర్టులో విచారణ జరిగింది. గత విచారణలో విద్యాసాగర్ తరఫున టి.నిరంజన్‌రెడ్డి వాదిస్తూ పిటిషనర్ అరెస్టు విషయంలో చట్టం నిర్దేశించిన మార్గదర్శకాలను పోలీసులు అనుసరించలేదని, అరెస్టుకు కారణాలను ఆయనకు వివరించలేదన్నారు. బంధువులకు తెలియజేయ లేదని తెలిపారు. అరెస్టుకు కారణాలను రిమాండ్‌కు ముందు ఆయనకు అందజేశారని.. రిమాండ్ ఆర్డర్‌లో కూడా వీటి ప్రస్తావన లేదని.. అందుచేత రిమాండ్ ఉత్తర్వులు చెల్లుబాటు కావని, వాటిని కొట్టివేయాలని కోరారు.

అయితే కుక్కల విద్యాసాగర్‌ను అరెస్టు చేసే సమయంలో పోలీసులు చట్టనిబంధనల ప్రకారమే నడుచుకున్నారని అడ్వకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు. అరెస్టు చేసేటప్పుడు నిందితుడిపై ఎవరు ఫిర్యాదు చేశారు.. ఏ కారణంతో అరెస్టు చేస్తున్నామో వారు వివరించారని.. అరెస్టు చేస్తున్న విషయాన్ని ఆయన స్నేహితుడికి కూడా తెలియపరిచారని వివరించారు. విద్యాసాగర్‌ను అరెస్టు చేసి రాష్ట్రానికి తరలించేందుకు అనుమతి కోరుతూ ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారని.. కోర్టు ఇచ్చిన ట్రాన్సిట్ ఆర్డర్‌పై పిటిషనర్ సంతకం కూడా చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో అరెస్టుకు కారణాలు చెప్పలేదని, పోలీసులు చట్టనిబంధనలు అనుసరించనందున రిమాండ్ ఉత్తర్వులు చెల్లుబాటు కావన్న విద్యాసాగర్ వాదనలో అర్థం లేదని ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు విద్యాసాగర్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పును వెల్లడించింది.




## పోలీసుల రక్తదాన శిబిరం

◆ ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు

కొత్తపేట (చైతన్యరథం): పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్‌లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తమ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులను కొనియాడారు. మన భద్రత, రక్షణ కోసం రోజంతా శ్రమించే పోలీసులకు, సిబ్బందికి ప్రజలంతా సహకరించడమే కాకుండా వారికి తగు గౌరవాన్ని ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ గోవిందరావు, సీఐ విద్యాసాగర్, ఎస్ ఐ సురేంద్ర, బూసి జయలక్ష్మి భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, ధరణాల రామకృష్ణ, కంఠంశెట్టి చంటి, మిద్దే ఆదినారాయణ, రెడ్డి తాతాజీ, చొడపనీడి భాస్కరరావు, బీరా ఇసాక్, దొనబోయిన ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి సోదరుల స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చా

◆వంగవీటి రాధాకృష్ణ వర్ధంతి

కార్యక్రమంలో పాల్గొన్న బొండా ఉమా

విజయవాడ (చైతన్యరథం): తాను రాజకీయాలకు రావడానికి, రాజకీయాలలో ఈ స్థాయికి ఎదగడానికి వంగవీటి రాధాకృష్ణమూర్తి, వంగవీటి మోహనరంగారావులే కారణమని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. సోమవారం వంగవీటి రాధాకృష్ణ 50వ వర్ధంతి సందర్భంగా విజయవాడ బందర్ రోడ్డులోని, వంగవీటి మోహన రంగారావు విగ్రహం వద్ద వంగవీటి రాధాకృష్ణ మూర్తి చిత్రపటానికి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరావు పూలమాలవేసి నివాళులర్పించారు. వంగవీటి రంగా, వంగవీటి రాధా ఇద్దరూ ప్రజల మన్ననలు పొందిన ప్రజా నాయకులు అని కీర్తించారు. తాను ఉన్నంతకాలం రాధా రంగా మిత్రమండలిలో పనిచేసిన అనుభవంతో ప్రజా సేవలు చేస్తూ ముందుకు సాగుతానని బొండా ఉమా వ్యాఖ్యానించారు. పేదలు, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటానని వంగవీటి



రాధాకృష్ణ మూర్తి 50వ వర్ధంతి సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగవీటి నరేంద్ర, నవనీతం సాంబశివరావు, చలమలశెట్టి సిద్ధు, దాసరి జయరాజు, సాంబతో పాటు పెద్ద ఎత్తున రాధా రంగా మిత్రమండలి నాయకులు, కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ ఎల్.వో.సి అందజేత

◆కుటుంబ సభ్యులకు అందజేసిన ఎంపి కార్యాలయ సిబ్బంది

విజయవాడ (చైతన్యరథం): నిరుపేద రోగులకి వైద్య విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తను వైజాగ్ లో వుండటంతో.. సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.2.50 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.వో.సి) లెటర్ ను సోమవారం తన కార్యాలయంలో ఇచ్చే ఏర్పాటు చేశారు. తిరువూరు నియోజకవర్గం ఎ.కొండూరు మండలం గొల్లమండ్ల గ్రామానికి చెందిన నల్లిబోయిన లక్ష్మీకి బ్రెయిన్ సర్జరీకి అవసరమైన వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.2.50 లక్షల ఎల్.వో.సి లేటర్‌ను నల్లిబోయిన లక్ష్మీ భర్త నల్లిబోయిన శ్రీనివాసరావుకి ఎంపి కార్యాలయ సిబ్బంది అందజేశారు. హైదరాబాద్ యశోదా హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న తన భార్య లక్ష్మీ వైద్యానికి సీఎంఆర్ ఎఫ్ ద్వారా సాయం అందించినందుకు ఎంపి కేశినేని శివనాథ్‌కి, ఎంపి కార్యాలయ సిబ్బందికి నల్లిబోయిన శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముల్పూరి కిషోర్, బాలినేని మోహన్ పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.పి కాల్వలపై గండ్లు పూడ్చివేయాలి

◆టీడీపీ ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ ఆదేశం



మైలవరం (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ (ఎన్.ఎస్.పి) కాల్వలపై పడ్డ గండ్లు పూడ్చివేతకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మైలవరం పట్టణంలోని శాసనసభ్యులు వారి కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఎన్.ఎస్.పి అధికారులతో సోమవారం ఉదయం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ... కొండపల్లి మేజర్, జక్కంపూడి మేజర్, చెవుటూరు మేజర్, వెల్వడం మేజర్, జమలాపురం మేజర్, రంగాపురం మేజర్, నూజివీడు, మైలవరం బ్రాంచ్ కాల్వలకు ఇటీవల సంభవించిన ఆకస్మిక వరదలకు పలుచోట్ల గండ్లు పడ్డాయన్నారు. దాని కారణంగా ఆయకట్టుకు సాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు.

గండ్లు పూడ్చివేతతో ఎన్.ఎస్.పి జలాలు సవ్యంగా సరఫరా అయ్యేవిధంగా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నవంబర్ 15 నుంచి సాగర్ జలాలు విడుదల చేయనున్న దృష్ట్యా ఎటువంటి ఆటంకాలు లేకుండా కాల్వలకు మరమ్మత్తులు చేపట్టి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో సాగునీరు సరఫరా చేసి చెరువులను నింపాలన్నారు. రైతులతో సమన్వయం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్.ఎస్.పి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితర అధికారులు, స్థానిక ఎన్డీయే మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి.. స్వర్గీయ నందమూరి తారకరామారావు పేరుతో ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఐదు రూపాయలకే అల్పాహారం, భోజన సదుపాయాలను అన్న క్యాంటీన్ల పేరుతో ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యానించారు. సోమవారం అనంతపురం ఓల్డ్ టౌన్ లో ఏర్పాటు అన్న క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతపురం పరిశీలకుడు కొంకతి లక్ష్మీనారాయణతో కలసి అన్న క్యాంటీన్ తనిఖీ చేపట్టిన ఆయన... క్యాంటీన్ లోనే భోజనం చేశారు. క్యాంటీన్ ప్రారంభించి నెల రోజులైనా.. భోజనం నాణ్యత ఎక్కడ తగ్గలేదని, కొందరు నాణ్యతపై దుష్ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది పేదల ఆకలి తీర్చేందుకు చేపట్టిన కార్యక్రమని, ఇలాంటి దుష్ప్రచారాలు ఎంత మాత్రం సరికాదన్నారు.



ఇక్కడ భోజనం చేస్తున్న వారంతా చంద్రబాబుకు మొక్కుతుంటే వైసీపీ నాయకులు మాత్రం విషప్రచారం చేస్తున్నారని అన్నారు. తక్కువ ధరకే మూడు పూటల అన్నం పెడుతున్న దేవుడు చంద్రబాబు అని ప్రజలంతా కీర్తిస్తున్నారని అన్నారు.

## జగన్ అన్ని వ్యవస్థలను నాశనం చేశారు

◆జగన్ జైలుకి వెళ్లడం ఖాయం

◆టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్

అమరావతి, చైతన్యరథం: వైఎస్ జగన్ రాష్ట్రంలో ఐదేళ్ల పాలనా కాలంలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో



మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా జగన్ మళ్ళీ అధికారంలోకి వస్తానని అనుకోవడం పగటి కలేనని, జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. జగన్ , షర్మిల మధ్య కుటుంబాల అంశంతో చంద్రబాబుకు ఏం సంబంధం ఉందని, వైసీపీ నేతలు విమర్శించటం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో ఐదేళ్లు జగన్ ప్రజలను ఎన్నో ఇబ్బందులు పెట్టారని, ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టి వేధించి జైలుకు పంపారని, అందుకే జగన్‌ను రాష్ట్ర ప్రజలు ఛీకొట్టి 11 సీట్లకు పరిమితం చేసి ఇంట్లో కూర్చోపెట్టినా సిగ్గు రాలేదని ఆయన విమర్శించారు . తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని వైసిపి నేతలు జీర్ణించుకోలేక ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. సొంత చెల్లెని కోర్టుకు ఈడ్చి జగన్ రచ్చ రచ్చ చేశారని అన్నారు. ఆస్తి కోసం సొంత తల్లిని చెల్లిని కోర్టుకు లాగిన జగన్ తల్లిని, చెల్లిని తిట్టించేందుకు సైకో ముఠాను దించారని ఆయన విమర్శించారు. చంద్రబాబు చేతిలో షర్మిల కీలుబొమ్మగా ఉందని జగన్ ప్రచారం చేయటం సిగ్గుచేటు అన్నారు. జగన్ కుటుంబ ఆస్తుల గొడవకు, తెలుగుదేశం పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు.

చంద్రబాబు హయాంలో మిగులు విద్యుత్తును ఇతర రాష్ట్రాలకు ఇచ్చే స్థాయిలో ప్రభుత్వం పని చేసిందని, జగన్ అధికారంలోకి వచ్చాక విద్యుత్ వ్యవస్థనే పూర్తిగా సర్వనాశనం చేశారని మండిపడ్డారు. తొమ్మిదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన చరిత్ర జగన్‌కే దక్కిందని ఆయన విమర్శించారు. విద్యుత్ ఛార్జీలపై మాట్లాడే అర్హత జగన్‌కు లేదన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం దశలవారీగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు.

## గత పాలకుల తప్పిదాల వల్లే రైతులకు కన్నీరు: మంత్రి సవితమ్మ

అనంతపురం (చైతన్యరథం): గత పాలకులు చేసిన తప్పులు వల్లే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు, రైతులు కష్టపడుతున్నారని మంత్రి సవితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం శ్రీ సత్యసాయిజిల్లా సోమందేపల్లిలోని చెరువు కింద ఉన్న హంద్రీ-నీవా కాలువను, పంట పొలాలను మంత్రి పరిశీలించారు. హంద్రీ-నీవా కాలువ త్రవ్వేటప్పుడు తమ ఆవేదనను నాయకుల దృష్టికి తీసుకెళ్ళామని, కాలువ త్రవ్వే అధికారులకు వినతి పత్రం అందించి... పది సంవత్సరాలు గడుస్తున్నా తమ కష్టాలు ఇప్పటికి తీరలేదన్నారు, తమ పంట పొలాలకు నీరు లేక నష్టపోతున్నామని మంత్రి సవితతో రైతులు మొరపెట్టుకున్నారు. రైతుల పంట పొలాలకు వెంటనే నీరు అందేలా చూడాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలందరూ బాగుండాలనే లక్ష్యంతో కష్టపడుతున్నారని, సోమందేపల్లి చెరువు కింద ఉన్న దాదాపు 500 ఎకరాల పంట పొలాలకు నీరు వచ్చేలా కృషిచేస్తానని ఆమె హామీ ఇచ్చారు. రైతు ఆనందంగా ఉంటేనే దేశం, రాష్ట్రం సుభిక్షించగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

